ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 19 సంచిక: 20 | ఆదివారం, 21 సెప్టెంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..




- మేడారం జాతర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగవద్దని స్పష్టం
- పూజారుల సూచనలతో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు నిర్ణయం
- ఈ నెల 23న మేడారం సందర్శించి డిజైన్లు ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి
- అమ్మవార్ల గద్దెలను యథాతథంగా ఉంచాలని కీలక ఆదేశం
- 2026 జాతర నాటికి ప్రపంచస్థాయి సదుపాయాల కల్పనే లక్ష్యం

**హైదరాబాద్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

మేడారం సమ్మక్కసారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి కోసం రూపొందించే మాస్టర్ ప్లాన్‌లో గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

అభివృద్ధి ప్రణాళికలను ఖరారు చేసే ముందు క్షేత్ర స్థాయిలో సమ్మక్కసారలమ్మ ..మిగతా 2లో




## మన సార్‌కు నేనేంత చెప్తే అంత

### విద్యుత్తుశాఖలో కాంట్రాక్టర్లతో బడా బ్రోకర్ సెటిల్మెంట్లు

- ఫలానా అధికారికి పోస్టింగ్ నేనే ఇప్పించా
- ఆ సీఎండీ పోస్టింగ్ కూడా మన చలవే
- సార్‌తో కేరళకు వెళ్లొచ్చా.. ఇవిగో ఫొటోలు
- నేనిప్పుడు.. సార్ వాళ్ల ఇంట్లోనే ఉన్నాను
- పోస్టింగ్ అయితే.. పనిని బట్టి లెక్క చూద్దాం
- తలలు పట్టుకుంటున్న అధికారులు

**హైదరాబాద్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

'మన సార్‌కు నేనేంత చెప్తే అంత. కావాలంటే చూడండి.. నేను ఇవాళ సార్ వాళ్ల ఇంట్లోనే ఉన్నా. ఇదే నేనున్న లొకేషన్.. చూడండి. సార్‌తో ఇప్పుడే కేరళకు వెళ్లొచ్చాను. ఇవిగో ఫొటోలు చూడండి. ఫలానా ఐఏఎస్‌కు పోస్టింగ్ నేనే ఇప్పించా. ఫలానా సీఎండీని నేనే నియమించా' ఇవీ విద్యుత్తు శాఖలో రాచకార్యాలు చక్కబెడుతున్నట్టుగా ఓ బ్రోకర్ చెప్తున్న మాటలు. ఇవన్నీ వట్టి మాటలా.. గట్టి మాటలా.. ఎవరి తరపున మాటలు అనే విషయంపై సచివాలయంలో చర్చనీయాంశంగా మారింది. సదరు ప్రైవేట్ వ్యక్తి వ్యవహారం వివాదాస్పదంగా నిలుస్తున్నది. చూస్తూ ఊరుకుంటే పెద్దల అండతో అతడు రెచ్చిపోతున్నాడని, ఐఏఎస్ అధికారులకు ఫోన్ ..మిగతా 2లో



## గ్రూప్II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన..

- గ్రూప్-II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన తేదీలు విడుదల
- హైదరాబాద్‌లో నాంపల్లి పాత క్యాంపస్‌లో ధృవపత్రాల వెరిఫికేషన్
- TSPSC వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లకు తుది గడువు
- నిర్ణీత తేదీల్లో హాజరు కాకపోతే అభ్యర్థిత్వం రద్దు




## రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

### దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన

- నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు
- భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు
- దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని
- అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం
- పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి



## బతుకమ్మకి ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదు

- లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం లేదు
- పండుగ పూట చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లో డీజిల్ పోయడానికి లేదు
- మాటలకు ఎక్కువ.. చేతులకు తక్కువ
- రోడ్లు గుంతల మాయమైపోయిన సిటీలో రోడ్లు
- గుంతలు పూడ్చే తెలివి లేదు.. ఫోర్త్ సిటీపై వ్యాఖ్యలు
- రాష్ట్రంలో వరదలకు నష్టపోయిన ప్రాంతాల్లో సహాయం చేయాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**హైదరాబాద్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

పల్లెటూర్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మిషన్ కాకతీయలో చెరువులు బాగా చేసి బతుకమ్మ మెట్లు కట్టించాడు.. బతుకమ్మ ఘాట్లు కట్టించాడు.. పండుగను అద్భుతంగా జరిపించుకోవడానికి ఫ్లడ్లైట్లు, రోడ్లు, సౌకర్యాలు ఏర్పాటు చేసేవారని, కానీ ఈరోజు బతుకమ్మకి ..మిగతా 2లో

## జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతాం

- ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత
- సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున వాదనలు వినిపించనున్న ఉత్తమ్
- కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు
- జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాటం



## ఇదే.. నా మరణ వాంగ్మూలం

- ఫేస్ బుక్‌లో మాజీ డీఎస్పీ నళిని సంచలన పోస్ట్
- ఉద్యమ సమయం నుంచి ఇప్పటిదాకా జరిగిన విషయాల వివరణ
- మరణ వాంగ్మూలం అని చెప్పడంతో ఆరోగ్యంపై ఇంటెలిజెన్స్ ఆరా





## డ్రగ్స్‌ను తరిమేద్దాం

- విద్యార్థులు బానిసలవుతున్నారు
- స్కూల్స్ నుంచి యూనివర్సిటీల దాకా ఇదే పరిస్థితి
- 3కే రన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# మన సార్‌కు నేనేంత చెప్తే అంత



మొదటిపేజీ తరువాయి

చేసి మరీ 'ఫలానా వివరాలు పంపించండి.. సార్ అర్జెంట్‌గా పంపమన్నారు' అని అంటున్నాడట. అసలేంటీ ఇతడి ఓవరాక్షన్ అంటూ కొందరు అధికారులు బహిరంగంగానే చర్చించుకుంటూ... తలలు పట్టుకుంటూ... అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

**ఎవరీ పవర్‌ఫుల్ బ్రోకర్?**

విద్యుత్తుశాఖలో తాను ఎంత చెప్తే అంత అనీ.. ఆర్థికశాఖ నుంచి బిల్లులు మంజూరు చేయిస్తాననీ.. సచివాలయంలో మెరుపువేగంతో, ఒక్క ఫోన్‌కాల్‌తో పనులు చక్కబెడుతున్న ఈ మెరుపుతీగ పవర్ చూసి.. ఉన్నతాధికారులు కూడా ఆశ్చర్యపోతున్నారని తెలుస్తున్నది. ఇంతకీ అతడు ఎవరా.. అని బ్యాక్‌గ్రౌండ్ ఆరా తీస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో కీలక విషయాలు బయటకు వస్తున్నాయట. సదరు బ్రోకర్ స్వస్థలం ఏపీలోని కడప జిల్లా అనీ.. ఇప్పుడు మంచి పొజిషన్‌లో ఉన్న నాయకుడికి ఏండ్ల నుంచి సన్నిహితుడనీ.. కొందరు చెప్తున్నారు. గతంలో సదరు నాయకుడి వ్యక్తిగత వ్యవహారాలు చూసేవాడట. ఇప్పుడు నాయకుడు మంచి స్థానంలో ఉండటంతో.. అతడి అండదండలతో తన 'పవర్' చూపిస్తున్నాడని సచివాలయవర్గాలు చెప్తున్నాయి. గట్టి నేతతో దిగిన ఫొటోలు చూపిస్తూ కొందరిని బెదిరిస్తున్నాడట. కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కూడా 'యవ్వారాలు' అన్నీ అతడితోనే మాట్లాతున్నారంట. కాంట్రాక్టులు ఇప్పించడం, బిల్లులు మంజూరు చేయించడమూ... గట్రా... అన్నీ పవర్‌ఫుల్ బ్రోకరే చూస్తున్నాడని విశ్వసనీయ సమాచారం.

**ఇచ్చట బిల్లులు మంజూరు చేయించబడును!**

సచివాలయంలో సదరు బ్రోకర్ ఓ నాయకుడి తరపున అన్ని వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే కాకుండా.. కాంట్రాక్టర్లతో పర్సంటేజీలు మాట్లాడుకుని సెటిల్‌మెంట్లు చేస్తున్నాడట. కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి.. 'ఏదైనా బిల్లు పాస్ కావాలంటే నా దగ్గరకు రండి' అంటున్నాడట. ఎవరైనా కాంట్రాక్టర్లు వస్తే.. రెండు, మూడు సార్లు తిప్పించుకున్న తర్వాత 'పైనోళ్లకు 15శాతం..నా వాటా వేరే' అంటూ అంటూ బేరం పెడుతున్నాడట. 'మీతోపాటు ఇంకా ఎవరైనా నమ్మదగిన కాంట్రాక్టర్లు ఎవరైనా తీసుకురండి. బిల్లులు పాస్ చేయించేద్దాం.. నాదీ బాధ్యత. అలాగే ఇంజినీర్ల పోస్టింగ్స్ కూడా ఉంటే చెప్పండి. పోస్టులను బట్టి లెక్క చూసుకుందాం' అంటూ దందాకు తెరలేపాడట. కొందరు పెద్దల అండదండలతోనే ఆ వ్యక్తి రెచ్చిపోతున్నాడని తెలుస్తున్నది. అతడి ఆగడాల నుంచి విముక్తి కల్పించాలని ఇంధనశాఖ, విద్యుత్తు సంస్థల ఉద్యోగులు కోరుతున్నారు.

**అతడి పేరెత్తితేనే చిరాకు**

సదరు నాయకుడు ఇచ్చిన చనువుతో ప్రైవేట్ వ్యక్తి తమ నెత్తిన కూర్చుకుంటున్నాడని కొందరు అధికారులు వాపోతున్నారని తెలుస్తున్నది. ఐఏఎస్ అధికారులకు ధమ్కీలు ఇవ్వడం, కాంట్రాక్టర్లతో సెటిల్మెంట్లు చేయడంలో బ్రోకర్ ఓవర్ చేయడం వివాదాస్పదంగా మారుతున్నదని సమాచారం. బ్రోకర్ పేరును ఎవరైనా ప్రస్తావిస్తే కూడా కొందరు అధికారులు చిరాకు పడుతున్నారట. ఇటీవల బ్రోకర్... ఏదో పైరవీ లేఖ పట్టుకుని ఒక ఐఏఎస్ అధికారి వద్దకు వెళ్లగా.. 'నువ్వు ఇంకోసారి నా దగ్గరకు రావొద్దు.. వెళ్లిపో' అంటూ ఆ అధికారి చీవాట్లు పెట్టారట. మరో ఐఏఎస్ అధికారి... ఆ బ్రోకర్‌కు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదట. సచివాలయంలో పవర్‌ఫుల్ బ్రోకర్ దందాలపై కొందరు అధికారులు ఓ పెద్ద ఐఏఎస్‌కు కూడా ఫిర్యాదు చేశారని తెలుస్తున్నది.

# అమ్మవార్ల గద్దెలను ముట్టుకోవద్దు..



మొదటిపేజీ తరువాయి

పూజారులతో చర్చించి, వారి సలహాలు, సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా, ఈ నెల 23న తాను స్వయంగా మేడారం సందర్శిస్తానని, మంత్రులు, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి డిజైన్లను ఖరారు చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు వెంటనే ఒక టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు. "పూజారులు కోరినట్లుగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించాలి. అయితే, అమ్మవార్ల గద్దెలను (రాతి రూపాలు) మాత్రం యథాతథంగా, ఎలాంటి మార్పులు చేయకుండా ఉంచాలి," అని ఆయన స్పష్టం చేశారు. మేడారంలో నిర్మించే స్వాగత తోరణాలు, ఇతర కట్టడాలన్నీ గిరిజన సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఆలయ పరిసరాల్లో స్థానిక సంప్రదాయ వృక్షాలను నాటాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వి. వెంకట నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరామ్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు. 2026 నాటికి మేడారం జాతరను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, భక్తులకు ఆధునిక సదుపాయాలతో నిర్వహించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# బతుకమ్మకి ప్రభుత్వం ఒక రూపాయి ఇవ్వలేదు



మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ఒక రూపాయి ఇవ్వలేదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. సికింద్రాబాద్ రాంగోపాల్ పేట డివిజన్ లోని కస్తూర్బానగర్ లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరద ముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని బాధితుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రీ మాన్ సూన్ ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలి.. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ , కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాళాల నుండి వరద రోడ్లపై పారుతుందని మండిపడ్డారు. ఒక రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో 7 , 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, దానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని దుయ్యబట్టారు. రోడ్లు గుంతల మాయమైపోయాయని,వాటిని పూడ్చే తెలివి లేదు గాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నాడన్నారు. ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం చేస్తున్నాడని మండిపడ్డారు. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని రేవంత్ రెడ్డి మాట్లాడం హాస్యాస్పదం అన్నారు. పదిమందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారన్నారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదన్నారు. పండుగ పూట చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లో డీజిల్ పోయడానికి లేదని, మాటలకు ఎక్కువ చేతులకు తక్కువ ఇది రేవంత్ పాలన అని పేర్కొన్నారు. ఈ పండుగ పూటైనా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసి అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చేయాలని కోరారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు మురికి కూపాలుగా మారాయన్నారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం, పేదలకు నిత్యవసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు.

# జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతాం

- **ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపుకు తెలంగాణ తీవ్ర వ్యతిరేకత**
- **సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున వాదనలు వినిపించనున్న ఉత్తమ్**
- **కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు**
- **జలాల్లో హక్కు వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాటం**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన జలాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, అవసరం అయితే ఏ రాష్ట్రంతోనైనా పోరాడతామని జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదులలో తెలంగాణకు చట్టబద్ధంగా లభించాల్సిన హక్కు వాటాను కచ్చితంగా సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు ప్రతిపాదనపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోందని గుర్తుచేశారు. రేపు ఢిల్లీకి వెళ్లి తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపిస్తానని, ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును అడ్డుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణను ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టులో ఎవరైనా తప్పు చేసి ఉంటే వారు ఎంతటి వారైనా చట్టానికి అతీతులు కాదని మంత్రి హెచ్చరించారు. తగిన ఆధారాలు బయటకు వస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన వెల్లడించారు. జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని వివరించిన ఉత్తమ్, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో ఎవరితోనైనా, ఏ స్థాయిలోనైనా పోరాటానికి వెనుకాడమని ఆయన పునరుద్ఘాటించారు.



# డ్రగ్స్‌ను తరిమేద్దాం



- **విద్యార్థులు బానిసలవుతున్నారు**
- **స్కూల్స్ నుంచి యూనివర్సిటీల దాకా ఇదే పరిస్థితి**
- **3కే రన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో రోజురోజుకూ విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలువుతున్నారని, స్కూల్స్ నుంచి మొదలుకుంటే యూనివర్సిటీల వరకు పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అందరం సమైక్యంగా డ్రగ్స్‌ను అరికట్టేందుకు పోరాటం చేయాలని, అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం బీజేవైఎం ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ దగ్గర 3కే రన్‌ను నిర్వహించారు. ఈ రన్ ను కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ లక్ష్యంగా డ్రగ్స్ ఫ్రీ కంట్రీగా దేశాన్ని చూడడమే లక్ష్యంగా యువతను చైతన్యం చేసేందుకు 3కే రన్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అత్యధిక యువత కలిగిన దేశం భారత్ అని, యువ మేధస్సు కలిగిన దేశం మనదని, యువతను, దేశ భవిష్యత్‌ను రక్షించుకోవాలన్నారు. అప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధించగలుగుతుందని వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ కంట్రీ కోసం అనేక చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ మహమ్మారిని అరికడితే దేశానికి తిరుగుండదని అన్నారు. 2047 వరకు ప్రపంచంలో భారత్ నెంబర్ వన్ దేశంగా అవతరించాలంటే డ్రగ్స్‌ను తరిమికొట్టాల్సిందేనని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు కూడా దీనిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. మరోవైపు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో అన్ని విభాగాల్లో ఏబీవీపీ విజయం సాధించడంపై కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గెలిచిన సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

# గ్రూప్II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన..

- **గ్రూప్-II సర్వీసెస్ ధృవపత్రాల పరిశీలన తేదీలు విడుదల**
- **హైదరాబాద్‌లో నాంపల్లి పాత క్యాంపస్‌లో ధృవపత్రాల వెరిఫికేషన్**
- **TSPSC వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లకు తుది గడువు**
- **నిర్ణీత తేదీల్లో హాజరు కాకపోతే అభ్యర్థిత్వం రద్దు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TSPSC) గ్రూప్II సర్వీసెస్ (సాధారణ నియామకం) కింద వివిధ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన తేదీలను ప్రకటించింది. కమిషన్ వెబ్సైట్‌లో ఇప్పటికే ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను ఉంచింది. ధృవపత్రాల పరిశీలన సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరగనుంది. రిజర్వ్ డే సెప్టెంబర్ 25గా నిర్ణయించారు. ఈ పరిశీలన సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీ (గతంలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ) పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్ (పాత క్యాంపస్) లో నిర్వహించబడుతుంది.

అభ్యర్థులు సెప్టెంబర్ 22 నుండి 25 వరకు TSPSC అధికారిక వెబ్సైట్‌లో వెబ్ ఆప్షన్లను వినియోగించుకోవాలి. ఈ ఆప్షన్లు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటారని కమిషన్ స్పష్టం చేసింది. కాబట్టి అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ధృవపత్రాల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి ప్రక్రియలో పరిగణించబడదని TSPSC హెచ్చరించింది. మరిన్ని వివరాల కోసం కమిషన్ అధికారిక




# రేపటి నుంచి కొత్త చరిత్ర మొదలవుతుంది

- **దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన**
- **నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు**
- **భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు**
- **దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని**
- **అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం**
- **పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి**

**నేషనల్‌బ్యూరో సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):**



దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు.

'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇదే.. మరణ వాంగ్మూలం

- **ఫేస్ బుక్‌లో మాజీ డీఎస్పీ నళిని సంచలన పోస్ట్**
- **ఉద్యమ సమయం నుంచి ఇప్పటిదాకా జరిగిన విషయాల వివరణ**
- **మరణ వాంగ్మూలం అని చెప్పడంతో ఆరోగ్యంపై ఇంటెలిజెన్స్ ఆరా**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):**

మాజీ డీఎస్పీ నళిని సోషల్ మీడియాలో తన అనారోగ్యం గురించి తెలియజేస్తూ "ఇదే నా మరణ వాంగ్మూలం" అంటూ సంచలన పోస్ట్ చేశారు. తెలంగాణ ఉద్యమం వల్ల తనకు నిలువెల్లా గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం ఉవ్వెత్తున నడుస్తున్న సమయంలో డీఎస్పీగా ఉన్న నళిని రాజీనామా చేసి ఉద్యమంలో పాలు పంచుకున్నారు. ఆ సమయంలో పోలీస్ ఉన్నతాధికారులు ఆమెపై తగిన చర్యలు తీసుకున్నారు. ఇది జరిగి పన్నెండేళ్లయ్యింది. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నళిని గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఆమెపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయలేదు. అదే సమయంలో నళిని దయానందుని ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుని అందులోనే వేద యజ్ఞ పరిరక్షణ సమితి స్థాపకురాలిగా మారారు. గత ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నళినికి సహాయం చేయాలని భావించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను పిలిపించుకుని మాట్లాడారు. నళినిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి తిరిగి ఉద్యోగంలో చేరేటట్టు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. అయితే, అనారోగ్య సమస్యలతో ఉన్న తాను ఉద్యోగం చేయలేనని నళిని చెప్పారు. తనకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఫేస్ బుక్‌లో పోస్ట్ పెట్టిన నళిని తాను చనిపోయిన తరువాత ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయవద్దని మీడియాను కోరారు. రిజైన్డ్ ఆఫీసర్, కవయిత్రి, యజ్ఞ బ్రహ్మ అని తనను సంభోదించాలనినారు. నళిని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

## ఇదీతోటపల్లిఎడమకాలువ, ప్రధాన నది రక్షక గోడలదుస్థితి.

**మన్యం జిల్లా : సెప్టెంబర్ 21(ప్రజా స్వరం)**

గరుగుబిల్లి మండలం: పై ఫోటోలు గమనిస్తే, ప్రయాణీకులు ఎంత జాగ్రత్తగా వెళ్లినా ఎడమ కాలువవైపు ,ప్రధాన కాలువ వైపు ఉన్న రక్షక గోడల శిథిలాల నుండి నదిలో పడి ప్రాణాలుపోయే అవకాశం ఉంది. ఇదే విషయం 2 నెలల క్రితం అప్పటి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాం... పత్రికల్లో కూడా వార్తలు వచ్చాయి... ఇప్పటికీ ఇదే పరిస్థితి.... ఏ అధికారులూ స్పందించటం లేదు... ఇదే దారిలో తోటపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు, తోటపల్లి దేవాలయానికి వస్తున్న భక్తులు , కాలి నడకన, వాహనాల్లోను వెళుతుంటారు... ఒక వేళ ఈ బ్రిడ్జి కూలిపోతే...జియ్యమ్మవలస, కురుపాం,గుమ్మలక్ష్మిపురం వెళ్ళే వాహనాలు వెళ్లాలంటే దారులు వెదుక్కోవలసిందే... ఇకనైనా ఇరిగేషన్ శాఖాధికారులు, రోడ్లు,భవనాల శాఖాధికారులు పట్టించుకోవాలని కోరుతున్నాం.. డి' పారి నాయుడు జట్టు ట్రస్ట్






## ఘనంగా ఎంగిలి పుల బతుకమ్మ సంబరాలు....

**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**

ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మెదక్ లోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో వివిధ రకాల పూలతో చేసిన బతుకమ్మలను ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో మహిళలు, యువతులు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మను మల్లం చెరువు లో నిమర్జనం చేయడం జరిగింది.





## శాలవాని కుంటకు ఇరిగేషన్ అధికారులు సరైన మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డుపై పారుతున్న నీరు

- **ముడుచింతలపల్లి నుండి కీసర వెళ్ళే దారి అధ్వాన్నం స్పందించని అధికారులు**

**శామీర్ పేట సెప్టెంబర్ 21(ప్రజాస్వరం)** ముడుచింతలపల్లి నుండి కీసర వెళ్ళే వెళ్ళే రోడ్డుపై నుండి శాలవని కుంటకు ఇరిగేషన్ అధికారులు సరైన మరమత్తులు చెయ్యక కుంట నుండి రోడ్డు పై నీరు వెళుతుండడంతో వాహనదారుకు, ప్రయాణికులకు అవస్థలు పడుతున్న అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ ఆఫీసు కార్యాలయానికి పక్కనే ఉన్నటువంటి శాలవాని కుంటకు సంబంధిత శాఖ ఇరిగేషన్ అధికారులు సరైన మరమ్మతులు చేపట్టకపోవడంతో కుంట మొన్న కురిసిన వర్షాలకు నిండి కట్ట కింది భాగం నుండి నీరు రావడంతో మూడుచింతలపల్లి నుండి కీసర వైపు వెళ్లే దారిలో కుంట నుండి వచ్చే నీరు నిలిచి ప్రమాదకరంగా మారి, వాహనదారులకు ఇబ్బంది నెలకొన్నది. ద్విచక్ర వాహనదారులు నీరు నిలిచిన చోటు నుండి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ గుంతలు ఉన్నాయనో తెలియక వెళ్లడంతో ఆదివారం ఓ ద్విచక్ర వాహనం అందులో పడిపోయింది. గతంలో అనేక మార్లు అధికారులకు తెలియపరిచినా కూడా, ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై సంబంధిత శాఖ అధికారులు కానీ, మున్సిపల్ అధికారులు కానీ మరి ఉన్నారా, ఉండి కూడా ఇలా వాహనదారులు ప్రమాదాలకు గురవుతుంటే చోద్యం చూస్తున్నారా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా, గ్రామ ప్రజలు అటు వాహనదారులు అధికారులపై మండిపడుతున్నారు. ఇకనైనా చర్యలు చేపడతారా లేదా అని ప్రశ్నిస్తున్నారు.







# ఉమ్మడి దౌల్తాబాద్ లో సద్దుల బతుకమ్మ ప్రారంభం

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాస్వరం)**

ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కాగా అందులో భాగంగానే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేసుకుంటూ నేటి తరానికి అందించాల్సిన బాధ్యత,కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం జానపద సాహిత్యాన్ని పరిరక్షించుకోవడం ఎంతో అవసరం. ప్రపంచంలోనే ఎక్కడ లేని సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు.కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. ఆదివారం బతుకమ్మ పండగ సంబరాలలో మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగాయి. ప్రతిరోజు ప్రత్యేక పేరుతో బతుకమ్మను మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మను పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9వ రోజు సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి పూలతోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకు వచ్చి రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. బతుకమ్మలను గౌరీ మాతగా పూజిస్తూ బతుకమ్మ ఆట పూర్తయిన తర్వాత మహిళలతో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామాలలోని చెరువులో నిమజ్జనం చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగ గుర్తించి ఘనంగా నిర్వహిస్తోంది.





## సిద్దిపేట జిల్లా అధికారులకు గవర్నర్ ప్రశంస

- **ప్రజలతో మమేకమై సేవలందించిన నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్ను శ్రీనివాస్ రావు, తొగుట సీఐ ఎస్.కె.లతీఫ్ లకు సత్కారం**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20( ప్రజాస్వరం) :** ప్రజలతో మమేకమై సేవలందించిన సిద్దిపేట జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయిలో ఘనత సాధించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు "ఆశాగీతాంజలి" వేదికగా ప్రముఖ రంజీ క్రికెటర్ నాగేంద్ర ఏడాదికి పైగా 31 జిల్లాల్లో 8,300 కి.మీ.ల మేర పర్యటించి గుర్తించిన అగ్రగామి అధికారులకు గౌరవప్రదమైన ప్రశంస పత్రాలు అందజేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథులుగా పాల్గొని సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్ను శ్రీనివాస్ రావు, తొగుట సీఐ ఎస్.కె. లతీఫ్ లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులకు లభించిన ఈ గుర్తింపు జిల్లా గర్వకారణమని స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న అధికారుల కృషి రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు.



## పెద్దల అమావాస్య అన్నదానం.


**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)**పెద్దల అమావాస్య పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ద్వారక చారిటబుల్ సొసైటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత మ్యాడమ్ బాలకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి నెల అమవాస్య రోజు మ్యాడం బాలకృష్ణ అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చెర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ రాగి అశోక్, మాజీ కౌన్సిలర్ గోదాల సాయిరాం, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ మధుసుధన్ రావు, కిర్తి బేకరీ యజమాని ప్రదీప్, మ్యాడం బాలరాం, షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, సయ్యద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




## పట్టపగలే ఓ మహిళ దారుణ హత్య

- **వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో చోటు చేసుకున్న దారుణం**

**తాండూరు, సెప్టెంబర్ 21(ప్రజా స్వరం)** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఆదివారం పట్టపగలే ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. స్థానికులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని వాల్మీకినగర్ ప్రాంతానికి చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ(43) అనే మహిళ మల్లప్ప మడిగే సమీపంలో భర్త రాజుతో కలిసి పంది మాంసం విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తుంది. మధ్యాహ్నం సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె దగ్గరికి వచ్చి మాట్లాడుతూ ఒక్కసారిగా ఆమెపై కత్తితో దాడి చేశాడు. ఆమె అరుపులు విన్న స్థానికులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే



ఆమె మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ఆమె శరీరంపై ఉన్న బంగారు నగలు కనిపించకపోవడంతో బంగారం కోసమే తెలిసినవారే హత్య చేసి ఉంటారని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ కుటుంబానికి పుట్ట మధుకర్ పరామర్శ.

**మంథని /పెద్దపల్లి,సెప్టెంబర్21(ప్రజా స్వరం):** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు తల్లి ప్రేమలత ఇటీవల మరణించగ హైదరాబాద్ లోని వారి నివాసంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోని సంతాపం వ్యక్తం చేశాడు.వారి వెంట ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని,యువ నాయకుడు పుట్ట శ్రీహర్ష్ ఉన్నారు.



## స్వదేశీ జాగరణ మంచ్ విదేశీ వస్తువులు బహిష్కరణకు పిలుపు

**తాండూరు, సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వదేశీ జాగరణ మంచ్ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ శివశంకర్, విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ శాఖ నిర్వహణలో పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో బీరప్ప గుడి దేవాలయం పక్కన స్వదేశీ వస్తువుల ఆవశ్యకత, విదేశీ వస్తువుల బహిష్కరణ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ శివశంకర్, విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ వస్తువుల బహిష్కరణ తద్వారా దేశ ఆర్థిక ప్రగతిని ప్రపంచంలోని అగ్ర రాజ్యాల సరసన నిలిపేందుకు సంకల్పించిన మన ప్రధానమంత్రి కలలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు




కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాద సంస్థలు, స్వదేశీ ఉద్యమకారులు, కార్యకర్తలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..!

- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..!

**కమాన్ పూర్/పెద్దపల్లి,సెప్టెంబర్21(ప్రజా స్వరం):**

కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల శాలపల్లె క్రాస్ రోడ్ వద్ద ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు.1952లో ఆసిఫాబాద్ నుండి శాసనసభకు ఎన్నికై 1971 వరకు ప్రాతినిధ్యం వహించారన్నారు.తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన నికార్సైన తెలంగాణ రాజకీయవాది అని పేర్కొన్నారు.చేనేత రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు,జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు కొలిపాక శంకర్,పల్లె నారాయణ, మాటేటి కుమార్,ఎలబోయిన రామ్మూర్తి,అనవేన దేవేందర్,మట్ట శంకర్,బొడ్డుపెల్లి సదయ్య,నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్ లో ఉచిత మెగా వైద్య శిబిరం.

**పెద్దపల్లి,సెప్టెంబర్21(ప్రజా స్వరం):**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్,విరాజ్,శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రుల వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు గాయత్రి విద్యానికేతన్,అమర్ నగర్ లో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపాడు.ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె స్కానింగ్ 2డి ఎకో,బిపి,ఇసిజి,షుగర్ పరీక్షలు,కంప్యూటర్ ఆధారిత కంటి పరీక్షలు,దంత పరీక్షలు ఉచితంగా చేయబడునని అన్నారు.ఈ సదవకాశాన్ని గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు ,అధ్యాపకులు వారి తల్లిదండ్రులు మరియు ఇతరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం...




**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)** మెదక్ మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణం నవాబు పేట్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని అన్నారు. మీరు ఏ కార్యక్రమం చేసినా మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒమర్ ఖాన్, డాక్టర్ సుజాయత్ అలి సూఫీ, గౌస్ మోహియుద్దీన్, మొయిజుద్దీన్, ఫాజిల్, అబెద్ అలి నద్వి, నసీర్ అహ్మద్, గఫ్ఫార్ నియాజీ, సాధత్ అలి జకీ, రియాజుద్దీన్ జర్నలిస్ట్ , మెదక్ మిల్లీ అసోసియేషన్, జమాత్ ఏ ఇస్లామీ హింద్ మెదక్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






# గోవిందాపూర్‌లో చిత్తు బొత్తు ఆటగాళ్ల అరెస్ట్

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20( ప్రజాస్వరం) :** మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో పోలీసులు చిత్తు బొత్తు ఆటగాళ్లను పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తెల్లవారు జామున ఎస్సై అరుణ్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేసి జూదంలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు.గ్రామంలో చిత్తు బొత్తు ఆట కొనసాగుతోందనే సమాచారంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, వారిని గజ్వేల్ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి అక్రమ జూదాలు మండలంలో ఎక్కడా జరగనివ్వబోమని ఎస్సై అరుణ్‌కుమార్ హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# ఒక్కేసి పువ్వేసి చందమామ..!

- గ్రామాల్లో మొదలైన బతుకమ్మ సందడి.
- ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభం.
- తొమ్మిది రోజులు బతుకమ్మ ఉత్సవాలు.
- పల్లెలు పట్టణాల్లో ప్రారంభమైన పండుగ వాతావరణం.

**పెద్దపల్లి,సెప్టెంబర్21(ప్రజా స్వరం):**





రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో... ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ గ్రామాల్లో బతుకమ్మ సందడి నెలకొంది.నేటి నుంచి తెలంగాణ లో బతుకమ్మ సంబరాలు జరుగనున్నాయి.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు చిహ్నం బతుకమ్మ పండగ.భాద్ర ప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభం అయ్యే ఈ సంబురాలు తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు.ప్రకృతితో మమేకమై ఈ పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటారు.గునుగు,తంగేడు,పట్టుకుచ్చు,బంతి, చామంతి వంటి రంగు రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక చోటకు చేరి ఆట పాటలతో సందడి చేస్తారు.నేడు ఆదివారం నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలుకానున్నాయి.బతుకమ్మ అంటే బతుకు అంటే తెలుగులో జీవితం అని అర్థం.అమ్మ అంటే తల్లి అని అర్థం.దీనినే బతుకమ్మ అని అంటారు.అంటే జీవితమంతా సంతోషకరంగా సాగిపోవా లనేది ఈ బతుకమ్మ పండుగ ఆంతర్యం.భాద్రప్రద అమావాస్యని తెలంగాణలో పెత్ర అమావాస్య అంటారు.ఈ రోజున ,గుమ్మడి,గునుగు, తంగేడు, పట్టు కుచ్చు, బంతి, చామంతి వంటి రకరకాల పువ్వులతో అందమైన బతుకమ్మని పేరుస్తారు.తోలి రోజున పేర్చే బతుకమ్మ ని ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు.బతుకమ్మని పెర్చేందుకు ఒక రోజు ముందే రకారకాల పువ్వులను సేకరించి వాటిని నీటిలో వేసి నిల్వ చేస్తారు.ఇలా ఒక రోజు నిద్ర చేసిన పువ్వులతో బతుకమ్మ మొదటి రోజున పేరుస్తారు.అందుకనే కొన్ని ప్రాంతాల్లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ అని కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతుకమ్మను పిలుస్తారట.తొలిరోజున పేర్చిన బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ. ఈ రోజున తులసి దళాలు,నువ్వులు, పల్లీలు,బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు.బతుకమ్మ ఆట పూర్తి అయ్యాక తర్వాత ఈ ప్రసాదాన్ని ఒకరికొకరు వాయనం ఇచ్చి పుచ్చుకోడవంతో మొదటి రోజు బతుకమ్మ పూర్తి అవుతుంది.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందంగా ముస్తాబవుతారు.మందా రం,గుమ్మడి,గునుగు,బంతి,చామంతి,సీతమ్మ జడలు వంటి రకరకాల అందమైన పువ్వులతో బతుకమ్మలను పేర్చి దేవుని పూజ గదిలో ఉంచి ముందుగా పూజ చేస్తారు .ఆ తర్వాత సాయంత్రం వాటిని ఊరిలో ఒక చోటకు చేర్చి ఆడిపాడి బతుకమ్మకి స్వాగతం చెబుతారు.ఇలా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ఘనంగా మొదలవుతాయి.

# పంచ పరివర్తనతో సమాజ పరివర్తన_ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

**శామీర్ పేట సెప్టెంబర్ 21(ప్రజాస్వరం)** రత్నయలం నగరంలోని తుముకుంట బస్తీ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం జరిగింది. ఆదివారం సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పేరుతో సమాజంలో సంఘాన్ని తీసుకునే ఒక మహత్తర కార్యము గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా శ్రీ కోడూరి ఓమ్ ప్రకాష్ పాల్గొన్నారు. రామాయణ మహాభారతంలో జరిగినటువంటి సంఘటనలు విజయదశమి ఉదాహరణలు, సంఘం ఈ వంద సంవత్సరాల్లో చేసిన సమాజసేవ కార్యక్రమాల గురించి వక్తలు చెప్పడం జరిగింది. పరమ పూజనీయ డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని స్థాపించారు, ఆనాటి నుండి ఈనాటి వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని సమాజంలో సంఘశక్తి కలౌయుగే అని చెప్పి సమాజం ద్వారానే ఈ దేశం మళ్ళీ ఆ విశ్వగురు స్థానంలోకి వెళ్తుందని డాక్టర్ జి చెప్పారు. ఇది భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పిన సందర్భంలోనిది యధా యధాయి ధర్మస్య గ్లానిర్భవతి భారత..... అర్జునుడు అడుగుతాడు నువ్వు ఎల్లప్పుడూ ఎలా అవతరిస్తావు అని కృష్ణుడు చెప్తాడు సత్య యుగంలో నరసింహుడిగా త్రేతా యుగంలో రాముడిగా ద్వాపర యుగంలో కృష్ణడిగా కానీ కలియుగంలో నేను ఒక వ్యక్తి రూపంలో రాను సంఘటిత సమాజం ఉన్నప్పుడు ఆ సమాజమే నా శక్తి అవుతుంది అని అంటాడు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజంలో పంచ పరివర్తన అనే మంత్రంతో ముందుకు వెళుతుంది. సమాజంలో ఐదు రకాలుగా పరివర్తన రావాలని సంఘం యొక్క ఉద్దేశం. 1.కుటుంబ ,ప్రబోధ 2.సమరసత, 3.పర్యావరణము, 4. స్వదేశీ,5. పౌర విధులు ఈ విధంగా ఐదు రకాలుగా సమాజంలో మార్పు తేవాలని సంఘం యొక్క ఆలోచన.



# ఫీజు బకాయిలు చెల్లించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్.

- 22న డిగ్రీ కళాశాలల బందుకు మద్దతు.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి కుమార్



**మన్యం జిల్లా : సెప్టెంబర్ 21 ( ప్రజాస్వరం)** పార్వతీపురం:ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల కోసం ఈనెల 22న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల బందుకుమద్దతు ప్రకటించారు. రవికుమార్ ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.4,200 కోట్లు, స్కాలర్షిప్పుల కోసం రూ.2,200 కోట్లు బకాయి చెల్లించేది ఎప్పుడో ప్రభుత్వం చెప్పాలన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థుల సర్టిఫికేట్లు వారి చేతుల్లో పెడతామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు తప్ప ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. దాదాపు పది లక్షల మందికిపైగా విద్యార్థులు స్విగ్గీ, జొమాటో, రాపిడోలో పని చేస్తున్నారని, కళాశాలల యాజమాన్యాలు భవనాలకు అద్దెలు, విద్యుత్ బిల్లులు, ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించలేకపోతున్నారని ఆయన తెలిపారు. విద్యాశాఖ మంత్రి మాటలు ఆకాశాన్ని తాకాయి కానీ ఆచరణ కనీసం గడప దాటే పరిస్థితి లేదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పూలను పూజించి గొప్ప పండుగ బతుకమ్మ....



**మెదక్ సెప్టెంబర్ 21 (ప్రజా స్వరం)** పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మల నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ కాంక్షించారు.


# గిరిజన ఇంజనీరింగ్ కాలేజ్ పనులు పూర్తి చేసి, తరగతులు ప్రారంభించాలి,

- ఇంజనీరింగ్ కాలేజీకి భూములు ఇచ్చిన గిరిజన నిర్వాహస్తులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు

**మన్యం జిల్లా : సెప్టెంబర్ 21 ( ప్రజాస్వరం)** కురుపాం వద్ద నిర్మిస్తున్న గిరిజన ఇంజనీరింగ్ పనులను ఆదివారం గిరిజనులతో కలిసి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు నాయకులు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన ఇంజనీరింగ్ కాలేజ్ పనులు ప్రారంభించి దాదాపు ఐదు సంవత్సరాలు అవుతుందని ఇంతవరకు ఇంజనీరింగ్ కాలేజీ పూర్తి చేయకపోవడం అంటే గిరిజన విద్యార్థులకు గిరిజనులకు, అన్యాయం చేయడమేనని అన్నారు ఇప్పటికే గిరిజన ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించి భోదన బోధ నేతర సిబ్బందిని నియమించినట్టు తెలుస్తుందని కానీ గిరిజన విద్యార్థులకు మాత్రం ఇంజనీరింగ్ విద్య అందుబాటులోకి రాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇంజనీరింగ్ కాలేజీ పూర్తి చేసి తరగతులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు అలాగే గిరిజన ఇంజనీరింగ్ కాలేజీకి భూములు త్యాగం చేసిన టేకరికండి, చంద్రశేఖర్ రాజపురం గిరిజనులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూమికి నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ నష్టపరిహారం కోసం పోరాటం చేస్తున్న సందర్భంలో గత రెండు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ గారు పోరాటంలో పాల్గొన్నారని కురుపాములో జరిగిన రాస్తారోకోలో అరెస్ట్ కూడా అయ్యారని జగదీశ్వర్ ఎమ్మెల్యే అయిన తర్వాత గిరిజనులకు న్యాయం జరుగుతుందని గిరిజనులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు అయినా జగదీశ్వరి ఆ దిశగా చర్యలు ప్రారంభించలేదని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఇచ్చిన మోమోరాండం లో గిరిజన ఇంజనీరింగ్ కాలేజ్ పనులు పూర్తి చేసి క్లాసుల ప్రారంభించారని చెప్పారు తప్ప గిరిజన ఇంజనీరింగ్ కాలేజీకి భూములు ఇచ్చిన గిరిజనులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఎక్కడ ఎమ్మెల్యే జగదీశ్వరి గారు డిమాండ్ చేసినట్టు పత్రికల్లో రాలేదని పోరాటం చేసిన జగదీశ్వరి గిరిజనులకు న్యాయం చేయకపోతే ఎవరు చేస్తారని గంగు నాయుడు ప్రశ్నించారు ఈ అసెంబ్లీ సమావేశాల్లో గిరిజన ఇంజనీరింగ్ కాలేజీ పై సమగ్రంగా ప్రస్తావించి ఇంజనీరింగ్ కాలేజీకి భూములు ఇచ్చిన గిరిజనులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించే బాధ్యత ఎమ్మెల్యే జగదీశ్వర్ గారిపై ఉందని వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే రానున్న కాలంలో గిరిజనుల తో మలివిడత పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరంగి సీతారాం గిరిజన నిర్వాసీతూలు పాల్గొన్నారు



# ఘనంగా మాసశివరాత్రి పూజలు



**శామీర్ పేట, సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం)** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. శనివారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



## దమ్ముంటే, ధైర్యం ఉంటే ఈ కేసును సీఐడీతో కాదు సీబీఐతో విచారణ జరిపించండి..

- తిరుమలలోని పరకామణిలో చోరీ జరిగిందన్న మంత్రి నారా లోకేష్..
- దమ్ముంటే, ధైర్యం ఉంటే ఈ కేసును సీఐడీతో కాదు సీబీఐతో విచారణ జరిపించండి..
- చంద్రబాబు హాయంలో జరిగిన దొంగతనం వీడియోలను బయట పెట్టాలి: భూమన కరుణాకర్ రెడ్డి



**ఏపీబ్యూరో సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

తిరుమలలోని పరకామణిలో చోరీ జరిగిందంటూ మంత్రి నారా లోకేష్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అసత్య ఆరోపణలు చేశారని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దమ్ముంటే, ధైర్యం ఉంటే ఈ కేసును సీఐడీతో కాదు సీబీఐతో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. రవి కుమార్ కు తమిళనాడు, కర్ణాటక, ఏపీలో ఆస్తులు ఉన్నాయి.. తమకు, మా బినామీలకు కానీ ఆస్తులు రాయించి ఉంటే సీబీఐ విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు. టీటీడీ చరిత్రలో దొంగతనం చేస్తూ దొరికిన వ్యక్తి నుంచి ఆస్తులను టీటీడీ ఇప్పించిన ఘనత మాది.. కల్తీ నెయ్యి తరహాలోనే సీబీఐ విచారణకు ఈ కేసును ఇవ్వాలని భూమన తెలిపారు.

అయితే, నా హాయంలో ఈ ఘటన జరిగిందే నిజమైతే నేను అలిపిరి దగ్గర నా తల నరుక్కుంటాను అని టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం తిరుమలను రాజకీయ అడ్డగా మార్చిందన్నారు. 2023లో రవి కూమార్ అనే ఉద్యోగి పరకామణిలో 800 డాలర్లు చోరీ చేస్తూ దొరికారు.. 20 సంవత్సరాలు అతను దొంగతనం చేస్తున్నట్లు గుర్తించి పట్టుకుంది వైసీపీ ప్రభుత్వం.. రవి కుమార్ ను పట్టుకున్న తరువాత వారి కుటుంబ సభ్యులందరూ పాప పరిహారంగా చేసిన తప్పుకు ప్రతిఫలంగా రూ. 14 కోట్లు రిజిస్ట్రేషన్ వాల్యు అయితే, బయట వందకోట్ల పైనా ఉన్న ఆస్తులను టీటీడీకి కానుక ఇచ్చారని భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

ఇక, ఆ ఆస్తులను తిరుమల తిరుపతి బోర్డులో తీర్మానం చేశారని భూమన చెప్పుకొచ్చారు. అప్పుడు నేను అధ్యక్షుడిని కాదు.. విజిలెన్స్ వాళ్ళను బెదిరించి ఆ సీసీటీవీ వీడియోలను బయట పెట్టారు.. చంద్రబాబు హాయంలో జరిగిన దొంగతనం పైనా వీడియోలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దమ్ముంటే గతంలో విచారణ జరిపిన విజిలెన్స్ నివేదికను ఇప్పుడు బయట పెట్టాలని కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## స్వర్ణ నారావారి పల్లెకు స్కోచ్ గోల్డెన్ అవార్డు..

- స్వర్ణ నారావారి పల్లెకు స్కోచ్ గోల్డెన్ అవార్డు..
- ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్ టాప్ తో రికార్డు..
- ప్రజలు, అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు

**ఏపీబ్యూరో సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డెన్ అవార్డును సాధించింది. ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకున్నందుకు గానూ గ్రామానికి ఈ అవార్డు దక్కింది. కేవలం 45 రోజుల వ్యవధిలోనే మొత్తం 1600 ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు నింపారు. కర్బన ఉద్గారాల తగ్గింపులో భాగంగా హరిత స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రారంభించిన ఈ ప్రాజెక్టులో ఉచితంగా ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేశారు. మొత్తం 3,396 కిలోవాట్ల సామర్థ్యంతో ఏడాదికి 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. రూ.3.39 కోట్ల రూపాయల విద్యుత్ సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఉత్పత్తి కానుంది.

ఇక, ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ద్వారా సౌరశక్తి ప్యానెళ్లను ప్రతీ ఇంటిపైనా ఉచితంగా ఏర్పాటు చేశాయి. అన్ని ఇళ్లకూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి మొత్తం గ్రీన్ ఎనర్జీని వినియోగిస్తున్న తొలి గ్రామంగా ప్రతిష్టాత్మక సంస్థ స్కోచ్ గోల్డెన్ అవార్డును ప్రకటించింది. అయితే, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా గ్రామానికి అవార్డు రావడంపై శుభాకాంక్షలు తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో సహకరించిన ప్రజలు, అధికారులకు అభినందనలు తెలియచేశారు.




## ఏపీకి రండి .. పూర్తి భరోసా ఇస్తాం..

- బెంగుళూరులో జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (FHRAI) 55వ వార్షికోత్సవ వేడుకలు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట
- ఏపీ పర్యాటక ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించిన మంత్రి దుర్గేష్
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే ఇన్వెస్టర్లకు భరోసా కల్పిస్తామని హామీ
- హోటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వెల్లడి



**ఏపీబ్యూరో సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామమని, ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హోటళ్లకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హోటల్ కాన్రాడ్‌లో ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (FHRAI) 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్ (పెట్టుబడులు) సత్యప్రభలు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఏపీలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన పర్యాటక పాలసీ 202429, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హోదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 55 వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని తెలిపారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనువైన ప్రాంతమని పేర్కొన్నారు.

కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకు భరోసా ఇచ్చే బాధ్యత తమదని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్ట్కార్డ్ హోటల్, రాడిసన్, సీషెల్ హోటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్ఫియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హోటల్స్, పాపీ హోటల్స్, ప్రమోద్ గ్రూప్ మరియు రామాడా వంటి 40 మంది ప్రముఖ హోటల్ అండ్ హాస్పిటాలిటీ, రిసార్ట్స్, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అలానే నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని వారిని మంత్రి దుర్గేశ్ ఆహ్వానించారు.

# ప్రతిపక్ష హోదా కావాలని చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు..

- వైసీపీలో గెలిచిన ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుంది..
- ప్రతిపక్ష హోదా కావాలని చిన్నపిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు..
- ప్రతిపక్ష హోదా చాక్లెట్, బిస్కెట్ కాదు ఇవ్వడానికి: మంత్రి అనిత

**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**

అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని అందరికీ కల ఉంటుంది.. జగన్ పుణ్యమా అని వైసీపీలో గెలిచిన ఎమ్మెల్యేలను దురదృష్టం వెంటాడుతుందని హోం మినిస్టర్ వంగలపూడి అనిత తెలిపారు. అసెంబ్లీకి వెళ్ళే అవకాశం జగన్ ఎమ్మెల్యేలకు ఇవ్వకపోవడం దురదృష్టం అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ ఒక మంచి వేదిక.. జగన్ కి ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇచ్చేది కాదు.. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి.. ప్రతిపక్ష హోదా ఇచ్చే సీట్లు రాలేదు కాబట్టి పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ అసెంబ్లీకి రావాలి అని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష హోదా కావాలని చిన్న పిల్లాడిలా జగన్ మారాం చేస్తున్నాడు.. ప్రతిపక్ష హోదా చాక్లెటో, బిస్కెటో కాదు అని మంత్రి అనిత పేర్కొనింది.

ఇక, గత వైసీపీ ప్రభుత్వంలో అసెంబ్లీలో చంద్రబాబుని అవమానిస్తే ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారు అని వంగలపూడి అనిత గుర్తు చేసింది. టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లొద్దని చంద్రబాబు చెప్పలేదు.. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు గత ప్రభుత్వంలో అసెంబ్లీకి వచ్చి పోరాటం చేశారు.. జగన్ అసెంబ్లీకి రాకపోతే మిగిలిన వైసీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలి కదా అని సూచించింది. జగన్ రాకపోతే అసెంబ్లీ ఆగలేదు..



11 మంది రాజీనామా చేసి వెళ్తే నష్టమేమీ లేదు.. ఉప ఎన్నికల్లో ఉన్నవాళ్లు కూడా ఓడిపోతారని చెప్పుకొచ్చింది. ఇక, లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతుంది.. విచారణ పూర్తైన తర్వాత లిక్కర్ స్కామ్ పై మాట్లాడుతామని మంత్రి వంగలపూడి అనిత వెల్లడించింది.

## బాపట్ల జిల్లాలో డివైడర్‌ను ఢీకొన్న కారు .. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

- కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- బాపట్ల జిల్లా మార్టూరు మండలం కొలలపూడి గ్రామం వద్ద ఘటన
- తిరుపతి నుంచి పిఠాపురానికి వెళుతుండగా ప్రమాదం




**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**

బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి వద్ద ఈరోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం పాలయ్యారు.

తిరుపతి నుంచి పిఠాపురానికి వెళుతున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. అతివేగం, కుక్క అడ్డురావడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతులను లక్ష్మణ్ (70), సుబ్బాయమ్మ (65), హేమంత్ (25)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు .. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన ఇలా

- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మోహన్‌లాల్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు
- అభినయంలో సహజత్వానికి ప్రాధాన్యం ఇచ్చే నటుడంటూ ప్రశంస
- అనువాద చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకులనూ మెప్పించారన్న పవన్ కల్యాణ్



**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**

భారతీయ చలనచిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్‌పై ఏపీ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనను అభినందిస్తూ ఎక్స్ వేదికగా సందేశం ఇచ్చారు.

ప్రముఖ నటుడు మోహన్ లాల్ ప్రతిష్ఠాత్మక దాదా సాహెబ్ పురస్కారానికి ఎంపిక కావడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన పవన్ కల్యాణ్, అభినయంలో సహజత్వానికి ప్రాధాన్యం ఇచ్చే నటుడని కొనియాడారు. కథానాయకుడిగా విభిన్న పాత్రలు పోషించి, 5 జాతీయ అవార్డులు పొందారని గుర్తు చేశారు.

తెలుగులో ఆయన నటించిన చిత్రాలు తక్కువే అయినప్పటికీ, అనువాద చిత్రాల ద్వారా మన ప్రేక్షకులను మెప్పించారని పవన్ కల్యాణ్ అన్నారు. ఇద్దరు, కంపెనీ, తెలుగు చిత్రం జనతా గ్యారేజ్ లాంటి చిత్రాలు తెలుగు వారికి బాగా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. మోహన్ లాల్ మరిన్ని విభిన్న పాత్రలు పోషించాలని ఆకాంక్షించారు.

## ఆర్డీటీ సేవలు ఆగవు... కేంద్రంతో మాట్లాడాం

- విదేశీ నిధుల లైసెన్సు పునరుద్ధరణ కాకపోవడంతో ఆర్డీటీకి కష్టాలు
- ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి నారా లోకేశ్ భరోసా
- ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ
- కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని వెల్లడి
- ఆర్డీటీని కాపాడుకోవడం అందరి బాధ్యత అని లోకేశ్ పిలుపు



**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**

రాయలసీమలో లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళనల నడుమ రాష్ట్ర ప్రభుత్వం కీలక భరోసా ఇచ్చింది. ఆ సంస్థ సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చూసేందుకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎదురైన తాత్కాలిక ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరిస్తామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు.


ఈ విషయంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆర్డీటీ అంటే కేవలం ఒక స్వచ్ఛంద సంస్థ కాదు, అది లక్షలాది పేదల ఆశాకిరణం. తెలుగు ప్రజలతో విడదీయరాని బంధం ఉన్న ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది," అని అన్నారు. విదేశీ నిధుల కోసం అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల పునరుద్ధరణ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు ఆయన తెలిపారు. "ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు రాష్ట్రప్రభుత్వం నుంచి అన్నిరకాల సహకారం అందిస్తాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

స్పెయిన్ దేశానికి చెందిన విన్సెంట్ ఫెర్రర్ అనే క్రైస్తవ మిషనరీ దశాబ్దాల క్రితం కరవుపీడిత అనంతపురం జిల్లాలో ఆర్డీటీని స్థాపించారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి వంటి ఎన్నో రంగాల్లో ఈ సంస్థ రాయలసీమ రూపురేఖలను మార్చడంలో కీలక పాత్ర పోషించింది. ఆయన మరణానంతరం, ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు.

అయితే, విదేశాల నుంచి విరాళాలు స్వీకరించేందుకు అత్యంత ముఖ్యమైన ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) అనుమతులను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించకపోవడంతో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నిధుల ప్రవాహం ఆగిపోతే, ఆర్డీటీ అందిస్తున్న సేవలకు తీవ్ర ఆటంకం కలిగే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, పార్టీలకు అతీతంగా పలువురు నేతలు, ప్రజలు ఆర్డీటీకి మద్దతుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జగన్ కు యనమల హితవు.. ఆర్టికల్ 188 చదువుకోవాలని సూచన

**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**



ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రశ్న హాస్యాస్పదమని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. వరుసగా 60 రోజులు సభకు రాని ఎమ్మెల్యేపై అనర్హత వేటు వేయొచ్చని చెప్పారు. అంతేకాక, తదుపరి ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనే విషయంలో కోర్టు నిర్ణయం మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని యనమల వివరించారు.

ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి అసెంబ్లీని బహిష్కరిస్తామనడం కూడా అనర్హత పరిధిలోకే వస్తుందని చెప్పారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) లో స్పష్టంగా ఉందని వివరించారు. ఈ విషయంపై క్లారిటీ కోసం రాజ్యాంగం చదువుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ కు యనమల సూచించారు. అప్పటికీ అర్థం కాకుంటే న్యాయవాదులను అడిగి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.

## అఫ్రిదీ కూడా పొగుడుతున్నాడు... రాహుల్ గాంధీ పాక్ పౌరసత్వం తీసుకోవాలన్న బీజేపీ నేత

- రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి అజయ్ అలోక్ తీవ్ర విమర్శలు
- రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ 90కి పైగా ఎన్నికల్లో ఓడిపోయిందన్న అలోక్
- భారత్‌లో పట్టించుకునేవారు లేరు, పాకిస్థాన్ పౌరసత్వం తీసుకోవాలని ఎద్దేవా
- తేజస్వి యాదవ్ చేపట్టిన యాత్ర జైలు యాత్రతో ముగుస్తుందని జోస్యం



**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి అజయ్ అలోక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 90కి పైగా ఎన్నికల్లో ఓడిపోయిందని, ఇది ఒక ప్రపంచ రికార్డు అని ఆయన ఎద్దేవా చేశారు. భారత్‌లో రాహుల్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదని, ఆయన పాకిస్థాన్ పౌరసత్వం తీసుకుంటే మంచిదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

ఆదివారం ఓ జాతీయ వార్తా సంస్థతో మాట్లాడుతూ అజయ్ అలోక్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రాహుల్ గాంధీ ఇప్పటికే ఒక గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ 90కి పైగా ఎన్నికల్లో ఓడిపోయింది. భారతదేశంలో ప్రజలు ఆయన్ను సీరియస్‌గా తీసుకోవడం మానేశారు. అందుకే నాదొక సలహా, ఆయన పాకిస్థాన్ పౌరసత్వం తీసుకోవాలి. అక్కడ ఆయనకు మంచి ఆదరణ ఉంది. చివరికి షాహిద్ అఫ్రిదీ కూడా ఆయన్ను పొగుడుతున్నాడు. ఇక భారత్‌లో ఆయనతో పనేముంది?" అని అలోక్ ప్రశ్నించారు.

బీహార్‌లో తేజస్వి యాదవ్ చేపట్టిన యాత్రపైనా అజయ్ అలోక్ స్పందించారు. అది కేవలం తన రాజకీయ మనుగడ కోసం చేస్తున్న పోరాటమని విమర్శించారు. "మొదట కాంగ్రెస్‌ను కాపాడటానికి రాహుల్ గాంధీ యాత్ర చేశారు. ఇప్పుడు తేజస్వి కూడా యాత్ర మొదలుపెట్టారు. కానీ చివరికి అది జైలు యాత్రతోనే ముగుస్తుంది" అని ఆయన జోస్యం చెప్పారు.

## చిట్టి తల్లీ సీటు ఇప్పిస్తా.. నిశ్చింతగా చదువుకో

**ఏపీబ్యూరో సెప్టెంబర్ 13(ప్రజాస్వరం):**



కేజీబీవీలో సీటు లభించకపోవడంతో పత్తి చేలలో కూలీ పనులకు వెళుతున్న జెస్సీ దుస్థితి తనను కదిలించి వేసిందని ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఓ వార్తా పత్రికలో వచ్చిన జెస్సీ కథనంపై ఆయన స్పందించారు. కేజీబీవీ అధికారులతో ఇప్పటికే మాట్లాడానని, జెస్సీకి సీటు ఇప్పిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చదువుకోవాలనే జెస్సీ ఆశను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియాకు మంత్రి అభినందనలు తెలిపారు.

**అసలేం జరిగిందంటే..**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలోని బూదూరు గ్రామానికి చెందిన జెస్సీ అనే విద్యార్థినికి కేజీబీవీలో సీటు దక్కలేదు. పేద కుటుంబానికి చెందిన జెస్సీ తల్లిదండ్రులకు ఆమెను చదివించడం ఆర్థిక భారంగా మారింది. దీంతో ఆమెను కూలి పనులకు తీసుకెళుతున్నారు. పత్తిపొలంలో జెస్సీ కూలీపని చేస్తున్న ఫొటోతో ఓ వార్తాపత్రిక చదువుకోవాలని ఉన్నా స్తోమత లేక కూలీగా మారిన చిన్నారి అంటూ కథనం ప్రచురించింది.

ఈ కథనంపై మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. ‘‘చిట్టి తల్లీ! కేజీబీవీలో నీకు సీటు వస్తుంది. నిశ్చింతగా చదువుకో!’’ అంటూ ఆ చిన్నారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా.. ‘పరిస్థితులు ఏమైనా కానీ పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు పత్తి చేలో మగ్గిపోవడం బాధాకరం. మీరు పిల్లలను బడికి పంపితే తల్లికి వందనం వస్తుంది. చక్కనైన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగు, బూట్లు, సాక్సులు, బెల్టు ఇస్తున్నాం. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. మనబడిలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత మాది. పిల్లల భద్రత భవితకు భరోసానిచ్చే బడికి మించిన సురక్షిత ప్రదేశం లేదు. విద్యకు పిల్లలను దూరం చేయొద్దు’ అని మంత్రి నారా లోకేశ్ విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు గా తుంకి వినీత్.

**శామీర్ పేట్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం)**

ఆలియాబాద్ మున్సిపల్ మజీద్ పూర్ గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడుగా తుంకి వినీత్ ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన తుంకి వినీత్ మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తానని, యూత్ ను మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కుడుముల.వెంకటేష్, భాస్కర్, కె వెంకటేష్, బాబు, చిన్నా, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## విద్యా ప్రోత్సాహకాలు స్ఫూర్తిదాయకం

- **ఉన్నత విద్యాభ్యాసంతో అపార ఉపాధి అవకాశాలు**
- **డాక్ యార్డ్ ఉద్యోగులు సేవలు ప్రశంసనీయం**
- **ఇండియన్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్**

**ఎన్ఏడి జంక్షన్,సెప్టెంబరు 21(ప్రజాస్వరం):**ప్రస్తుత సమాజంలో ఉన్నత విద్యాభ్యాసంతోనే విద్యార్థులకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఇండియన్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ అన్నారు. ఆదివారం ఎన్ఏడి జంక్షన్, కాకానినగర్ కేటిబి కళాక్షేత్రంలో విద్య , క్రీడల్లో రాణిస్తున్న సుమారు 35 మంది విద్యార్థులకు క్రికెటర్ భరత్ చేతుల మీదుగా విద్యా ప్రోత్సాహకాలను అందజేశారు. ప్రశంస పత్రం.. నగదు.. జ్ఞాపకాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ మాట్లాడుతూ విద్యార్థులు తాము కోరుకున్న రంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు.. ఇప్పుడు క్రీడల ద్వారా కూడా అనేకమందికి ఎన్నో అవకాశాలు లభిస్తున్నట్లు భరత్ చెప్పారు. రక్షణ రంగంలో సేవలు అందిస్తున్న డాక్ యార్డ్ ఉద్యోగులు ఒకవైపు దేశ రక్షణలో సేవలు అందిస్తూనే, మరోవైపు సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తన తండ్రి కూడా డాక్ యార్డ్ ఉద్యోగి అని, ఆయన సంపాదనతోనే తాను అంచలంచలుగా క్రికెట్ లో ఎదుగుతూ వచ్చానన్నారు. అందరు ఆశీస్సులతో భవిష్యత్తులో క్రికెట్ లో మరింతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు ఆయన తన ఆకాంక్షను వ్యక్తం చేశారు .కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు..న్యూరాలజిస్ట్ ఇందాల వెంకట రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు చేయూతను అందించాలన్నారు. అప్పుడే పేదరికం తగ్గుతుందన్నారు. విద్యా ప్రోత్సహకాలు పిల్లలకు మరింత స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అయ్యా రంగాల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విద్య.. క్రీడా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు.. ఈసారి కూడా నీట్.. ఇంజనీరింగ్ తో పాటు పలు తరగతుల విద్యార్థులకు ఈ ప్రోత్సాహకులు అందించామన్నారు. అనంతరం క్రికెటర్ భరత్, ప్రముఖ వైద్యులు రాజేష్, సంఘం గౌరవ అధ్యక్షులు గంట శ్రీనుబాబు జబర్దస్త్ ఫేమ్ అప్పారావు తదితరులను కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో డాక్ యార్డ్ కే.టిబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి ,కార్యదర్శి విజనగరి భాస్కరరావు లు మాట్లాడుతూ అసోసియేషన్ నిర్వహించిన అనేక కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్యవర్గ సభ్యులు,వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.




## మరుగుదొడ్డికి వెళ్లి గుండెపోటుతో రైతు మృతి

- **మూడు నెలల వ్యవధిలో తండ్రి కొడుకులు మృతి**
- **దౌల్తాబాద్ లో విషాదం**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 20( ప్రజాస్వరం)**

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోవిషాదం చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన ఆదివారం తెల్లవారుజామున మరుగుదొడ్డికి వెళ్లిన సమయంలో గుండెపోటుకు గురై జిర్కపల్లి నర్సింలు(38)అక్కడికక్కడే మృతి చెందాడు. గత మూడు నెల క్రితం మృతుడి కుమారుడు స్వామి రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందిన విషయం తెలిసిందే మూడు నెలల వ్యవధిలో ఒకే కుటుంబం లో ఇద్దరు మరణించడం బాధాకరం

అంత్యక్రియల సమయంలో వాతావరణం దిగ్భ్రాంతిని కలిగించింది. గ్రామస్థులు ఈ ఘటనను దురదృష్టకరంగా వ్యాఖ్యానిస్తూ కన్నీటి పరమయ్యారు.







# కోర్టు కేసు వివాదంలో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన అధికారులు

- కాసులకు కక్కుర్తి పడి ఇల్లు మంజూరు చేసిన అధికారులు
- తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు
- అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్న మున్సిపల్ అధికారులు







**మొయినాబాద్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవిన్యూ పరిధిలో కోర్టు కేసు వివాదంలో ఉన్న స్థలానికి మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు సమయంలో లబ్ధిదారులకు అర్హతలు ఉన్నాయా లేవా? 40 నుంచి 60 గజాల స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించాకే ఇంద్రమ్మ ఇల్లును మంజూరు చేయాలి. కానీ ఇవేమీ పట్టనట్టు మొయినాబాద్ మున్సిపల్ అధికారులు కోర్టు వివాదంలో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇల్లు ఎలా మంజూరు చేశారో వారికే తెలియాలి.. ? కోర్టు వివాదంలో ఉన్న స్థలానికి ఇల్లు మంజూరు చేయడాన్ని చూస్తుంటే లబ్ధిదారుల నుంచి భారీ ఎత్తున ముడుపులు అందుకొని ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. చిలుకూరు, హిమాయత్ నగర్ రెవిన్యూ గ్రామాల పరిధిలో కాసులకు కక్కుర్తి పడి మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కోర్టు వివాద స్థలంలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నట్లు తనకు న్యాయం చేయాలని ఆగస్టు 12వ తేదీన బాధితుడు మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు వాపోతున్నారు.కోర్టు వివాదం లో ఉన్న స్థలానికి ఇందిరమ్మ ఇంటిని ఏ విధంగా మంజూరు చేశారని ప్రశ్నిస్తూ?బాధితుడు తనకు న్యాయం చేయాలని ఆగస్టు 29న ఫిర్యాదు చేశారు. కానీ ఇక్కడి మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసిన మున్సిపల్ అధికారులే పొరపాటు జరిగిందని తక్షణమే ఇందిరమ్మ ఇంటిని రద్దు చేస్తామని చెప్పారు గానీ ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలోనే దర్జాగా ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేస్తుంటే సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేశారు. అంతేకాకుండా తమకు చెందిన స్థలంలో అక్రమంగా ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేస్తున్నారని స్థానిక మొయినాబాద్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేసిన పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. బాధితులకు అండగా నిలవాల్సిన మున్సిపల్, పోలీస్ అధికారులు అక్రమ నిర్మాణ దారులకు అంటగా నిలుస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు అందుకొని అక్రమ నిర్మాణదారులకే అండగా నిలుస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నరని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**111జివోకు తుట్లూ పొడుస్తున్న మున్సిపల్ అధికారులు**

జంట జలాశయాలైన ఉస్మాన్, హిమాయత్ సాగర్ ల పరిధిలో 84 గ్రామాలను క్లబ్ చేస్తూ 1993 నాటి ప్రభుత్వం జీవో111 ను విడుదల చేస్తూ చట్టం చేసింది. కాని మొయినాబాద్ మున్సిపాలిటీ అధికారులు 111జివోకు తూట్లు పొడుతూ అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా వసుళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. దీంతో మున్సిపాలిటీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. జంట జలాశయాలకు పది కిలో మీటర్ల దూరం వరకూ ఎలాంటి ఎత్తైన నిర్మాణాలు, నీటి ప్రవాహానికి అడ్డుకట్టలు, నిర్మించరాదు.

మున్సిపాలిటీ పరిధిలోని వందల సంఖ్యలో భారీ భవంతులు అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయని నిత్యం ఏదో ఒక పత్రికల్లో కథనాలు వస్తున్న మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు. అక్రమదారుల నుంచి మున్సిపల్ అధికారులు భారీగా ముడుపులు అందుకొని అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నరని, ఇందుకు బాధ్యుడైన కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అమ్యామ్యాలకు అలవాటు పడిన మున్సిపాలిటీ అధికారులు మొయినాబాద్ లో జీవో నెం. 111లో ఉన్నప్పటికీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో బహుళ అంతస్తుల నిర్మానాలు యదేచ్ఛగా సాగిస్తున్నాయి. జీవోనెం 111 పరిధిలో చెక్ డ్యామ్లు కాంక్రీట్ వెల్స్, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టొద్దంటూ జీవో స్పష్టం చేస్తుంది. కానీ అధికారుల ధన దాహానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జీవోలు, చట్టాలు నిర్వీర్యమైపోయయి, బహుళ అంత స్తులనిర్మాణాలు చేపట్టడం నిషేధం. అయినప్పటికీ డబ్బే పరమావధిగా భావించి అవినీతి అధికారులు నిర్మాణదారులతో కుమ్మక్కై చట్టాలను కాలరాస్తూ ఆక్రమాలకు తెగబడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణదారుల కట్టడాలు రిసార్ట్స్, ఫామ్ హౌజ్ వర్ధిల్లుతున్నాయి. మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో హిమాయత్ నగర్ రేవన్యూ భారీ ఎత్తున అక్రమ భవంతులు నిర్మిస్తున్నారు.


Complaint Application

Date:12-08-2025

To,
The municipality commisnor ,
Moinabad
Ranga Reddy(D),
Telangana State.

Subject: Request for Action Against Illegal Construction in my grand father's property ( Grama Kantam) open plot, case is pending in the court and case no. OS 16 / 2014.

Dear Sir/Madam,

I hope this letter finds you well. I am writing to bring to your immediate attention a matter of grave concern regarding illegal construction in the my grand father's property open plot, under the name of pailu prathap .

It has come to our notice that Mr. Pailu prathap activity is in direct violation of law, while case is pending in the court.

In light of the above, I kindly request that the Himayathnagar, (moinabad )municipality take immediate action, by demolishing the illegal construction.

I trust that you will treat this matter with the seriousness it deserves and take the requisite action at the earliest. I would appreciate a written confirmation of the steps being undertaken to address this issue.

Thank you for your attention to this matter.

OFFICE OF THE MUNICIPALITY 29 AUG 2025




### అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**పి.శ్రీధర్ బాధితుడు (హిమాయత్ నగర్)**



**కోర్టు (కేసు నెంబర్ OS16/2014)లో కేసు పెండింగ్ లో ఉన్నట్లు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసి నిర్మాణ పనులు నిలిపివేయాలని, కోరిన పట్టించుకోవడం లేదు.మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు సాగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని బాధితుడు కోరుతున్నారు.**

# హైదరాబాదులో పోలీసు వాహనాలపై 'టీఎస్' స్థానంలో 'టీజీ'

- **హైదరాబాద్ పోలీసు వాహనాల నెంబర్ ప్లేట్లపై మార్పులు**
- **'టీఎస్' స్థానంలో 'టీజీ' అక్షరాలను చేర్చిన అధికారులు**
- **తొలి దశలో 134 పెట్రోలింగ్ వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లు**
- **వాహనాల మరమ్మతులు, ఆధునీకరణకు రూ.1.6 కోట్ల వ్యయం**
- **రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు పోలీసు శాఖ చర్యలు**
- **త్వరలో ఇతర పోలీసు వాహనాలకు కూడా మార్పు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**హైదరాబాద్ నగర రోడ్లపై తిరిగే పోలీసు వాహనాల రూపురేఖలు మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంక్షిప్త నామాన్ని 'టీఎస్' నుంచి 'టీజీ'గా మార్చిన నేపథ్యంలో, హైదరాబాద్ పోలీసులు తమ వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, కొత్త 'టీజీ' నెంబర్ ప్లేట్లతో కూడిన 134 పెట్రోలింగ్ వాహనాలను ఆదివారం తిరిగి విధుల్లోకి ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచనలతో ఈ మార్పులు జరుగుతున్నాయి. సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీఏఆర్) హెడ్క్వార్టర్స్ అధికారులు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 188 ప్రభుత్వ వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు, వాటికి అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పాత ప్లేట్లను తొలగించడం, బంపర్లు, డోర్లకు పెయింటింగ్, ఇంజిన్ రిపేర్లు, ఇతర పనుల కోసం సుమారు రూ. 1.6 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీఏఆర్) తెలిపారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర సమయాల్లో తక్షణ స్పందన వంటి కీలక విధుల్లో ఈ వాహనాలు పాలుపంచుకుంటాయని అధికారులు పేర్కొన్నారు. తొలి దశలో పెట్రోలింగ్ వాహనాల ప్రక్రియ పూర్తి కాగా, త్వరలోనే ట్రాఫిక్ ఏసీపీ, ఇన్స్పెక్టర్, పైలట్, ఇంటర్సెప్టర్ వాహనాలకు కూడా 'టీజీ' నెంబర్ ప్లేట్లను అమర్చనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనాలను ఎల్లప్పుడూ శుభ్రంగా, మంచి కండిషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024 ఫిబ్రవరిలో రాష్ట్ర సంక్షిప్త నామాన్ని మార్చాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం ఎలాంటి నియమాలు పాటించకుండా 'టీఎస్'ను ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కూడా వాహన రిజిస్ట్రేషన్ల కోసం 'టీజీ' కోడ్ను అధికారికంగా ప్రకటించడంతో, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో ఈ మార్పును అమలు చేస్తున్నారు.




## పెన్షన్ డబ్బుల కోసం తల్లిని చంపిన కొడుకు

**-వికారాబాద్ జిల్లా గడిసింగాపూర్లో ఘటన**

**పరిగి సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**పున్నామ నరకం నుంచి రక్షిస్తాడనుకున్న కొడుకు పెన్షన్ డబ్బుల కోసం కన్నతల్లిని చంపిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడిసింగాపూర్లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మిట్టకోడూర్ మల్లమ్మ (57)కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ముగ్గురికీ వివాహాలు కాగా, పెద్ద కుమారుడు ఆంజనేయులు మద్యానికి బానిసయ్యాడు. ఇతని మొదటి భార్య మృతి చెందగా, రెండో భార్య విడాకులు తీసుకుంది. ఎలాంటి సంపాదన లేకపోవడంతో తల్లికి వచ్చే ఆసరా పెన్షన్ డబ్బులు లాక్కుని నిత్యం మద్యం తాగేవాడు. ఇటీవల పెన్షన్ రావడంతో గత బుధవారం సాయంత్రం డబ్బులు ఇవ్వమని అడగ్గా.. ఆమె నిరాకరించింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఆంజనేయులు విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్రగాయాలపాలై మరుసటి రోజు శుక్రవారం ఇంట్లోనే చనిపోయింది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. చిన్న కుమారుడు మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపర్చిన అనంతరం నిందితుడిని రిమాండ్కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.





## దేశా ప్రధాన న్యాయమూర్తిని అవమా-నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **వన్ టౌన్ సిఐ కి న్యాయవాదుల ఫిర్యాదు**

**ప్రజాస్వరం, సిద్దిపేట, సెప్టెంబర్ 21:** భారత రాజ్యాంగం బద్ధమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, దేశ న్యాయ వ్యవస్థ పైన అవమానపరిచే విధంగా వాట్సాప్ లో పోస్టు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం సిద్దిపేట వన్ టౌన్ సిఐ కి న్యాయవాదులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అడ్వొకెట్ పల్లెటూరు ప్రసాద్ మాట్లాడుతూ... భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడని కొంతమంది సోషల్ మీడియాలో కించపరిచే విధంగా పోస్టు పెట్టడం దారుణం అన్నారు. ప్రధాని న్యాయమూర్తి అయినా జస్టిస్ బిఆర్. గవాయి కి " శునకములను సింహాసనం " ఆయన ఫోటోతో పోస్ట్ చేయడం దళితులకు, అన్నగారిన వర్గాల మనోభావాలను దెబ్బ తీసినట్టుగా ఉందని అన్నారు. ఇలాంటి పోస్టు పెట్టిన వ్యక్తులను వెంటనే కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.





# చిరు వ్యాపారస్తుల కు ఉపాధి కల్పించండి సోమవారం చలో జీవీఎంసీ. కీ తరలిరండి

- **ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపు**

**విశాఖపట్నం,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** గ్రేటర్ విశాఖ నగర పరిధిలో అన్ని జూన్లో తర తరాలుగా చిన్న చిన్న వ్యాపారం చేసుకుని బ్రతుకు జీవనం సాగిస్తున్నా వారిపై జీవీఎంసీ అధికారులు సచివాలయం అధికారులు పోలీసులను దగ్గర పెట్టుకొని బెదిరించి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అర్ధాంతరంగా దౌర్జన్యంగా తొలగించి వీరందరి రోడ్డుమీద నెట్టడం అన్యాయం అని ఇప్పటికే జీవీఎంసీ అధికారులు చాలామందికి ఈ నగరంలో వ్యాపారం చేసుకొనుటకు గుర్తింపు కార్డులు, ట్రేడ్ లైసెన్స్, చిల్లర పన్నులు వసూలు చేస్తూ ఇప్పుడు తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ నిరుపేదలైన చిరు వ్యాపారుల పట్ల కొట్టడం ఎంతవరకు సమంజసం అని ఏఐటియుసి రాష్ట్ర పడాల రమణ ఆవేదన వ్యక్తం ఆదివారం ఉదయం ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్లో చిరు వ్యాపారస్తుల సమావేశంలో ఆయన పడాల రమణ మాట్లాడుతూ ఈ వ్యాపారంగా ఉపాధిగా చేసుకుంటూ బ్రతుకుతున్న చిన్న మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన ముద్ర లోన్లు రోజువారి ఫైనాన్స్ లు క ట్టుకోలేక వస్తున్న ఆదాయంతో జీవనం సాగించలేక సతమతమవుతున్న చిరు వ్యాపారుల బ్రతుకులు మరింత దుర్భార్యం గురవుతారని అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించాలని అన్నారు సుప్రీంకోర్టు నిబంధనలను కూడా పక్కనపెట్టి వారికి అన్ని ప్రాంతాల్లో హకరసు జోన్స్ గుర్తింపు కార్డులు,, మంచినీరు, టాయిలెట్స్ మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఉన్నప్పటికీ నేటి వరకు వాటిని గాలికి వదిలేసి అవేవీ చేయకుండామీరు ఇష్టారాజ్యంగా చిన్నచిన్న తోపుడు బళ్ళు షాపులు తొలగించి ఇబ్బందులు గురి చేసే ఈ విధానాన్ని ఏఐటీయూసీ కార్యదర్శి పడాల రమణ తీవ్రంగా ఖండించారు తక్షణమే జీవీఎంసీ అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవంగా వ్యాపారం చేసి బతుకుతున్న వారిని గుర్తించి హాకర్స్ జోన్ ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తూ సోమవారం చలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద జరుగు ధర్నాకు పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆరిలోవ ఏరియా చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు నాయకులు కోరక రమణ.రెడ్డి సత్తిరాజు రాజు తదితరులు పాల్గొన్నారు

# విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిది.

- **టియుడబ్ల్యూ జె (ఐ జె యూ) జిల్లా అధ్యక్షులు మాధవరావు కు సన్మానం.**
- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్.**

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 21 (ప్రజాస్వరం):** నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. అనంతరం టియుడబ్ల్యూ జే (ఐజేయూ) యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాధవరావు ను ఆప్యాయతగా ఆలింగనంతో పాటు కరచాలనం చేసి ఆయనతో ముచ్చటించారు. ఇటీవల నూతనంగా అధ్యక్షుడిగా బాధ్యతగా తీసుకున్న మాధవరావును ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర శ్రామికులని, ప్రభుత్వాలు చేస్తున్న తప్పిదలను ఎత్తిచూపుతూ ప్రజలకు ప్రశ్నించే గొంతుకలుగా నిలబడుతుండడం చాలా గర్వకారణమని అన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు భాస్కర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,గట్టు వెంకన్న, ఉప్పల భాస్కర్,జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# వర్కట్పల్లి గ్రామంలో ప్రభుత్వం నూతన ఫిల్టర్ ను ఏర్పాటు చేయాలి

- **సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

**వలిగొండ,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో పాడైపోయిన వాటర్ ఫిల్టర్ కు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన వాటర్ ఫిల్టర్ ను మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు ఆదివారం గ్రామంలోని పాడైపోయిన వాటర్ ఫిల్టర్ వద్ద మహిళలతో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వాటర్ ఫిల్టర్ పాడైపోయి గ్రామంలోని అనేకమంది వృద్ధులు మహిళలు ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోలేదని వాటర్ ఫిల్టర్ పాడైపోవడంతో గ్రామపంచాయతీ వరకు సుమారు అర్థ కిలోమీటర్ నడిచి వారు నీరు తెచ్చుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటర్ ఫిల్టర్ కు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన వాటర్ ఫిల్టర్ను ప్రభుత్వం మంజూరు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయన్నారు గత ప్రభుత్వం అధికారులు, పాలకులు అనేకమార్లు చెప్పిన పట్టించుకోలేదని ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే గారికి ఈ విషయంలో విజ్ఞప్తి చేయడంతో దివిస్ కంపెనీ ద్వారా వాటర్ ఫిల్టర్ ను మంజూరు చేయిస్తానని హామీనిచ్చారని వెంటనే హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, మాదుగుల వెంకటేశం, ఆకుల మారయ్య, గోగు కిష్టయ్య, స్థానిక ప్రజలు మహిళలు మీసాల గౌరమ్మ, సాయమ్మ,కందుకూరి బాలమ్మ,మీసాల అండాలు, యాదమ్మ, సిర్పంగి చంద్రమ్మ,పల్లెర్ల లక్ష్మమ్మ,, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక దందా పై మాజీ ఎమ్మెల్యే మాట్లాడటం సిగ్గు చేటు

- **ఇసుక దందా పై మాజీ ఎమ్మెల్యే మాట్లాడటం సిగ్గు చేటు**
- **ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్ల కూ అడ్డా, బి ఆర్ ఎస్...**
- **బి ఆర్ ఎస్ నాయకులారా ఖబర్దార్..**
- **ఎమ్మెల్యే గండ్ర జీ ఎస్ ఆర్ ను, విమర్శించే స్థాయి మీది కాదు**
- **స్థాయి మరచి మాట్లాడితే ఎదురు దాడి తప్పదు**
- **మీడియా సమావేశంలో రేగొండ మండల కాంగ్రెస్ నాయకులు**

**రేగొండ,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** రేగొండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన రేగొండ మండల కాంగ్రెస్ నాయకులు. బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో ఇసుక దందా, దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ల దందాలు చేసిన చరిత్ర మీది, ఒక్కో నాయకుడు ఒక్కో నీచ వ్యాపారం చేసి ప్రజలను మోసం చేసి ఇప్పుడు నీతి వాక్యలు మాట్లాడటం దయ్యాలు వేదాలు మాట్లాడినట్టు ఉందన్నారు. మండల నాయకులు పేకాట రాయుల్లు, వసూళ్ల రాయుల్లు, అని మండల బి ఆర్ ఎస్ నాయకుల పై తీవ్రంగా మండి పడ్డారు.ఎలక్షన్, సెలక్షన్, సెటిల్మెంట్ ,కూ కేరఫ్ బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి,అధికారములో ఉన్నప్పుడు చెన్నపూర్ నుండి చెంచు కాలనీ వరకు ఇద్దరు మంత్రులతో శంకుస్థాపన చేసిన రోడ్డు నిధులు ఏమయ్యాయో చెప్పాలన్నారు. మాజీ ఎమ్మెల్యే శిలపలకం ఎక్కడి నుండి ఎక్కడి వరకు వేసారో తెలియని కొంతమంది గల్లీ లీడర్లు అవగాహనా లేకుండా మాట్లాడటం సిగ్గు మాలిన పని అన్నారు. గల్లీ లీడర్లు నిజం ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. నాలుకలు కోయడం మీకే కాదు మాకు కూడా తెలుసు అన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర కూడా బీసీ,ఎస్ సి, ఎస్ టి నాయకులు ఎదిగితే ఓర్వలేని నాయకుడు బీసీ సర్పంచ్ లపై కేసులు పెట్టిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేది అన్నారు. ఇప్పటికైనా బి ఆర్ ఎస్ నాయకులు పద్ధతి మార్చుకొని నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. లేదంటే ఎదురు దాడులు తప్పవని హెచ్చరించారు. మాట్లాడటం విడ్డురం అన్నారు.






# ఇందుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనసన్మానం

**కరీంనగర్,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సమాచారహక్కు సాధన కమిటీ ఉపాధ్యక్షులుగా మంతెన శ్రీకాంత్ నియమితులు అయిన సందర్భంగా ఇందుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చెల్పూరి విష్ణమాచారి,అధ్యక్షులు,మంతెన మధు,బండోజు రాజేందర్,మంతెన సాంబమూర్తి,శ్రీరాముల మహేందర్,కుమారస్వామి,విశ్వపతి అంజనేయులు,గోకులకొండ రవీందర్,నర్సింగోజు విద్యాసాగర్, రమేష్,శ్రీరాముల రాజు,కనకయ్య,సుందరయ్య, చంద్రయ్య,మచాద్రి,వైకుంఠం,వినయ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం

- **ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ




ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1) కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గద్వాల ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేసిన జోగులాంబ గద్వాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెందల రాజేష్

**జోగులాంబ గద్వాల,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా కేంద్రంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ జోగులాంబ గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





# త్రాగునీటీ సమస్య ను పరిష్కారంచిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, బీజేపీ నాయకులు.

**కరీంనగర్,సెప్టెంబర్ 21 (ప్రజా క్షేత్రం):** చిగురుమామిడి గ్రామ ప్రజల దాహార్తి నివారణార్థం ప్రజల అవసరమే మా ప్రాధాన్యం అనే భావాన్ని ఆచరణలో చూపిస్తూ బీజేపీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ప్రత్యేక కృషితో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు & కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ తో మాట్లాడి, బోరు సాంక్షన్ చేయించి, తాగునీటి సౌకర్యాన్ని అందజేయడం జరిగింది. దీనిపట్ల చిగురుమామిడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ బండి సంజయ్ కుమార్ కి మరియు స్థానిక బిజెపి నాయకులు శ్రీ పొన్నం శ్రీనివాస్ కి మరియు బీజేపీ బూత్ అధ్యక్షులు దొంత కర్ణాకర్, బండారుపల్లి రాయమల్లు,బొల్లి సాయికుమార్, ముదిగిరి రాజు,కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైష్ణవి ఎంక్లేవ్ సమస్యలు పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని వైష్ణవి ఎంక్లేవ్ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. కాలనీలోని రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. తరువాత వైష్ణవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను విన్నారు. రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వైష్ణవి ఎంక్లేవ్ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గంప కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి ఈశ్వరయ్య,ఆది విష్ణుమూర్తి,సంజీవ,ప్రవీణ్,కార్తీక్ గౌడ్,డా.శ్రీకాంత్,కొండారెడ్డి, ప్రవీణ్ రెడ్డి,చెన్నారెడ్డి ,చందు తదితరులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ కబ్జాకు యత్నం చేసిన మాజీ ఆర్మీ ఉద్యోగి

**నిజామాబాద్,సెప్టెంబర్21(ప్రజాస్వరం):**

ఖాళీ భూమి కనిపిస్తే చాలు బెదిరింపులు చేయడం పట్టా కాగితాలు తక్కువ ధరకు ఇవ్వాలని ఒత్తిడి చేయడం లేదంటే చంపుతా అంటూ పరోక్షంగా తన అనుచరుల ధ్వరా బెదిరింపులు చేయడం వారికి అలవాటు వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చింరాజ్పల్లి గ్రామానికి చెందిన తోట రాజేశ్వర్ అలియాస్ జంటి రాజేశ్వర్ తన బావమరిది హనుమంతు తో కలిసి శివారులో అణగారిన వర్గాల భూములను కబ్జాకు యత్నిస్తున్నారు గతంలో దళితుల భూమి కబ్జా చేయడానికి విఫలయత్నం చేసిన సపిలికృతం కాలేదు మళ్ళీ ఇటీవల ఎనిమిది కుటుంబాలకు చెందిన భూమిని తమ బావ మాజీ ఆర్మీ ఉద్యోగి కావున గ్రామంలో గల భూమి ఎక్కడైనా తీసుకునే హక్కు ఉంది అంటూ బెదిరింపులు చేస్తూ బి.సాయన్న,జె.హరినరాయన,జె.నర్సయ్య కుటుంబ సభ్యులను బెదిరింపు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారూ వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.





## ఇచ్చిన మాట ప్రకారం పెంచన్లను పెంచాల్సిందే

- **ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ**

**శంకర్ పల్లి సెప్టెంబర్ 20(ప్రజాస్వరం ):**ఎన్నికల సమయంలో పెంచు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పెంచన్లను పెంచాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్ మాదిగ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ మాదిగ, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీల ముట్టడి సందర్భంగా శంకర్ పల్లి మండలం మోకిల, దొంతాన్ పల్లి గ్రామంలో పంచాయతీ జన్వాడ వార్డు కార్యాలయల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్దులు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు చేయూత పించను దారులకు పెంచన్లను పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు చేయూత పించను దారులకు నాలుగు వేలకు, వికలాంగులకు ఆరువేల రూపాయలకు పెంచాల్సిందేనన్నారు. ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో తన మాట నిలబెట్టుకోవాలన్నారు.



## విచ్ఛిన్నకర వ్యక్తులకు ఎవరి మద్దతు లేదు

- **రేపు టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ లేదు**
- **-సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలి**
- **TWJF జిల్లా కమిటీ**
- **జిల్లా అధ్యక్షుడు బండారి రాజు.**
- **ప్రధాన కార్యదర్శి మార్క మురళీకృష్ణ**

**భూపాలపల్లి,సెప్టెంబర్21. (ప్రజాస్వరం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొందరు విచ్ఛిన్నకర వ్యక్తులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పై కుట్ర పన్ని విచ్ఛినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ జరిగిందని,పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నిక కూడా జరిగింది. గతంలో యూనియన్ ను ఏ మాత్రం పట్టించుకోని కొందరు తమ స్వప్రయోజనాల కోసం సంఘాన్ని వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. జర్నలిస్టుల సమస్యలను,సంఘం అభివృద్ధిని పట్టించుకోకుండా సంఘాన్ని బలహీన పర్చిన వారే నేడు సంఘం నాయకత్వం తమకే కావాలంటూ కుట్రలు చేస్తున్నారు. ఒకే పత్రికకు చెందిన వారు యూనియన్ తమదంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, మహాసభ పేరుతో మభ్యపెట్టి వసూళ్ళకు తిరుగుతున్నారు. ఈ చర్యలను ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు,సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్ధంగా యూనియన్ బలోపేతానికి కృషిచేస్తున్నారు.అందులో భాగంగానే గతంలోనే భూపాలపల్లి జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ,కమిటీ ఎన్నిక జరిపించడం జరిగింది. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణంలో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచన,సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్ధితో సంఘాన్ని చీల్చేందుకు ఈనెల 22 న మళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నారు. విచ్ఛిన్నకర వ్యక్తుల చేస్తున్న చర్యలకు జిల్లాలోని జర్నలిస్టుల మద్దతుగానీ, ప్రజాప్రతినిధుల, అధికారుల మద్దతు గానీ లేదు. కేవలం రాష్ట్ర,జిల్లా సంఘంలోని ఒక పత్రికకు చెందిన కొద్ది మంది జర్నలిస్టులు, సంఘం నాయకుల మద్దతుతో ఫెడరేషన్ ను విచ్ఛిన్నం చేసే చర్యలకు



పాల్పడుతున్నారు. జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై దృష్టి పెట్టకుండా,ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయి. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ ను చీల్చే కుట్రలు జరుగుతున్నాయి. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో భయటపడుతుంది. ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ ను విచ్ఛిన్నం కానివ్వబోమని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఫెడ్డరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెండ్యాల రంజిత్ కుమార్ ,గైని రమేష్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బండారి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క మురళి కృష్ణ,యూనియన్ సభ్యులు బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగత్ పల్లి మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి.

**పెద్దమందడి,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన బోయ చిట్టెమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 32000 మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చొరవతో బాధితురాలికి సీఎం సహాయ నిధి కింద చెక్కు మంజూరు అయిందని ఆయన తెలిపారు. ఆదివారం జగత్ పల్లి లోని చిట్టెమ్మ ఇంటికి వెళ్లి మంజూరైన 32 వేల విలువగల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెంటన్న, హుస్సేన్, రాములు, వెంకట్ రాములు, చెన్నయ్య, ఆశన్న, బోయ వెంకటయ్య, గిరన్న, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.





## ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

**వలిగొండ,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం ):**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పద్మశాలి సంఘం మరియు మార్కండేయ అసోసియేషన్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అంటే , ఒక ఆకాంక్ష, ఒక ఆశయం కలిగిన ఉద్యమ నేత,దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం, నిజాం పాలనపై నిప్పులు చెరిగిన ధీరుడు. ప్రజాభ్యుదయ కంకణ ధారుడు! తెలంగాణ ఉద్యమానికి జల దృశ్యాన్ని ధారపోసిన ధీరోదాత్తుడు ఆ మహనీయుడి సేవలను మర్చిపోలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి గౌరవ అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఉపాధ్యక్షుడు దొంత శ్యాంసుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్ , డైరెక్టర్ పెండెం విఘ్నేష్,గర్దాసు మనోహర్ మరియు పద్మశాలి కుల పెద్దలు గంజి నారాయణ,దొంత శంకరయ్య, ఐటీ పాముల కుమార్,జిల్లా నందయ్య,గంజి బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్,వంగరి రమేష్, పాపని రాజు,కూరపాటి భూమయ్య,పారుపల్లి నరసింహ,మిర్యాల శేఖర్,పున్న ఆంజనేయులు నవీన్,వలందసు లక్ష్మీనారాయణ,బోడ ఈశ్వర్, గంజి ధనంజయ,

## స్పాట్ గిఫ్ట్ ల పేరుతో కాసం కుచ్చుటోపీ..

- **లబోదిబోమంటున్న వినియోగదారులు**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 21(ప్రజాస్వరం ):** మాల్స్ అంటేనే వాటి యాజమాన్యం రూ.100 పెట్టుబడితో రూ.1000 సంపాదించడమనేది జగమెరిగిన సత్యం. అద్దాల మేడలో రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య నాసిరకం వస్తువులను పెట్టి నాణ్యమైనవిగా కొనుగోలుదారులకు అంటగట్టడం బహిరంగ రహస్యమే. ఇక పండగల సీజన్ వస్తే చాలు రకరకాల గిఫ్ట్ ఎరగా వేసి కస్టమర్లను పీల్చి పిప్పి చేస్తుంటారు. అలాగే జిల్లా కేంద్రంలో ఒక బట్టల షాపింగ్ మాల్ నయా మోసానికి తెర లేపింది. స్పాట్ గిఫ్టుల పేరుతో షాపింగ్ మాల్ యాజమాన్యం కస్టమర్లకు కుచ్చుటోపీ పెడుతున్నారు. తీరా మోసపోయామని తెలుసుకున్న కొనుగోలుదారులు లబోదిబోమంటూ షాపింగ్ మాల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

**కాసం స్పాట్ గిఫ్ట్ ల పేరుతో మోసం**

రాష్ట్రంలో బతుకమ్మ, దసరా, దీపావళి పండుగ సందడి నెలకొంది. ఉన్నా లేకున్నా ప్రతి కుటుంబం పండగలప్పుడు కొత్త బట్టలు కొనుక్కోవడం మామూలే. దీనినే అదునుగా తీసుకొని బట్టల దుకాణాల వ్యాపారస్తులు కస్టమర్ల కొనుగోళ్లపై గిఫ్టులు ఇస్తామంటూ ఎర వేస్తారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా ప్రారంభమైన కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ యాజమాన్యం కూడా నయా మోసానికి తెరలేపింది. ప్రతి 1,000 రూపాయల కొనుగోలుపై స్పాట్ గిఫ్ట్ ఇస్తామని ప్రచారం చేసింది. షాపింగ్ మాల్ ముందు పెద్ద కమాన్ తో పాటు షాపింగ్ మాల్ వ్యాప్తంగా అక్కడక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేసింది.

**కంగుతిన్న కస్టమర్లు**

ప్రతి 1000 రూపాయల కొనుగోలుపై ఏదో ఒక గిఫ్ట్ వస్తుందని ఆశతో కొనుగోలుదారులు కాసం షాపింగ్ మాల్ వైపు క్యూ కట్టారు. అయితే కొనుగోలు చేసిన తర్వాత బిల్లు కట్టే సమయంలో అక్కడ సిబ్బంది చెప్పే విషయం విని కంగుతిన్నారు. స్పాట్ గిఫ్ట్ 2500 కొనుగోలుపై మాత్రమే ఇస్తున్నామని చెప్పడంతో వారు సిబ్బందిని నిలదీశారు. మాల్ సిబ్బంది నుంచి రెండు రకాల సమాధానాలు వస్తుండడంతో కస్టమర్లను గందరగోళం నెలకొంది. మాల్ లో పనిచేసే పై స్థాయి ఉద్యోగులను అడగగా గిఫ్టుల స్టాక్ అయిపోయిందని, పది రోజుల తర్వాత వచ్చి గిఫ్ట్ లు తీసుకోవాలని సూచించడంతో కొనుగోలుదారులు మోసపోయినట్టు గ్రహించారు. ఇలాంటి షాపింగ్ మాల్ పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారి నుండి బలమైన వాదనలు వినిపిస్తున్నారు.




## అగ్నివీర్ శిక్షకులకు టీ షర్టులు, షాట్స్ వితరణ

- **అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం.**
- **వనపర్తి సిఐ కృష్ణయ్య.**

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ అయ్యాపురెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు (అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్) ఏసిటిఓ ప్రసన్న కుమార్ రెడ్డి తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సీఐ కృష్ణయ్య అన్నారు. విశ్రాంత ఆర్మీ జవాన్ ప్రస్తుత యూనియన్ బ్యాంక్ లో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తున్న గబ్బర్ సింగ్ 38 మంది నిరుద్యోగ యువకులకు అగ్నివీర్ ఉద్యోగాల కోసం సొంత నిధులతో శిక్షణ ఇప్పిస్తున్నారు. గతంలోనే నాలుగు బ్యాచులకు శిక్షణ ఇప్పించి ఎంతోమందిని దేశ సేవకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే అయ్యప్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున పెద్దమందడి మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన తనయుడు ప్రసన్న కుమార్ రెడ్డి కూడా అగ్ని వీర్ శిక్షకులకు తన వంతు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆదివారం సీఐ కృష్ణయ్య, చిన్నంబావి ఎస్సై జగన్ ల నేతృత్వంలో గబ్బర్ సింగ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం 38 మంది శిక్షకులకు అయ్యప్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున నాణ్యమైన టీ షర్టులు,షాట్స్ వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## దసరా సెలవులు జాగ్రత్తలు పాటించాలి ఎస్సై స్వాతి

**మక్తల్ ప్రతినిధి,సెప్టెంబర్21(ప్రజాస్వరం):**దసరా పండుగకుఊరు వెళ్లే ప్రజలు మీ వస్తువులో పోయినయి అన్నీ తెలిసిన వందకు డయల్ చేయమని ఎస్సై స్వాతి తెలిపారు అమరచింత మండల ప్రజలకు తెలియజేయడమేమనగా దసరా పండగ వస్తున్న సందర్భంగా అందరికీ సెలవులు ఉన్నందున గ్రామస్తులు ఊరు విడిచి వేరే ఊరికి వెళ్లునప్పుడు తమ ఇండ్లలోని వస్తువులను జాగ్రత్తగా భద్రం చేసుకుని వెళ్ళవలెను. విలువైన వస్తువులు, నగలు ,డబ్బు ఉన్న ఎడల బ్యాంకులలో భద్రం చేసుకొని వెళ్లవలెను. ఎవరైనా వ్యక్తులు అనుమానస్పదంగా గ్రామంలో సంచరించిన యెడల




వారి యొక్క సమాచారం పోలీసులకు తెలుపవలెను. దసరా పండుగ ఉన్నందున గొర్రెలు, మేకల యొక్క

## మియాపూర్ కనకదుర్గ, కాళిమాత ఆలయ విషయంలో కోర్టు కీలక ఆదేశాలు.

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 21(ప్రజా క్షేత్రం):** మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్ బాడీ వద్ద గల కనకదుర్గ కాళిమాత ఆలయాలో సందీప్ మహారాజ్ అనే వ్యక్తి అయన అనుచరులు అమావాస్య రోజు శాశత్రానికి విరుద్దంగా పూజలు నిర్వహించడం మరియు హుండీలో ని 1,30,800, ( లక్ష ముప్పై వేల ఎనిమిది వందల రూపాయలు ) వాడుకోవడం పై ఈనెల 3వ తేదీ రోజు కనకదుర్గ కాళిమాత ఆలయ అధ్యక్షులు రాచమళ్ళ కృష్ణ పటేల్ గౌడ్ OS. NO.1537 /2025 ద్వారా కోర్టును ఆశ్రయించడంతో, సందీప్ మహారాజ్ మరియు అతని అనుచరులు ఆలయంలో పూజలు చేయరాదని కోర్టు ఆదేశాలు జరిచేయగా, కోర్టు ఆదేశాల పై సందీప్ మహారాజ్ OS.NO. 1712 /2025 ద్వారా కోర్టును ఆశ్రయించగా సందీప్



మహారాజ్ వేసిన కేసు కొట్టివేస్తూ సందీప్ మరియు బి. వినయ్, జి. దయానంద్, కె. సంతోష్, కె. అర్చనల పై కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ కొనసాగుతుంది అని, కనకదుర్గ కాళిమాత ఆలయంలో ఎలాంటి పూజలు చేయరాదని తేది : 19092025 రోజు ఆదేశాలు జారిచేయడం జరిగిందని అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు.

## సాంస్కృతిక కార్యక్రమాలతో మెరవనున్న శరన్నవరాత్రి వేడుకలు

**ఇసిఐయల్,సెప్టెంబర్ 21(ప్రజా క్షేత్రం):**కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నిర్వహణలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,అర్చనలు, సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 22న అఖండ దీపారాధన,గణపతి పూజ, నవకలశ స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి.ప్రతి రోజు ఉదయం పూజలు,సాయంత్రం పారాయణం,కుంకుమార్చనలు జరుగుతాయి. అలంకరణలో బాలాత్రిపురసుందరి,గాయత్రి, కనకదుర్గ,కాత్యాయిని,ధనలక్ష్మి, వైష్ణవి,అన్నపూర్ణ,సరస్వతి, రాజరాజేశ్వరి,మహిషాసురమర్ధిని, విజయ దుర్గ దేవి విభిన్న రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా భక్తి గీతాలు,కోలాటం,కూచిపూడి నృత్యం,సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 28న అన్నప్రసాదం ,అక్టోబర్ 4న అమ్మవారి చీరల వేలం, శోభాయాత్ర, నిమజ్జనం జరుగుతుంది.కాలనీ వాసులు, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించవచ్చని ఉత్సవ కమిటీ తెలిపింది.




## సింహాచలంలో ట్రూత్ వివేకామృతం పుస్తక ప్రదర్శన

**సింహాచలం,సెప్టెంబర్ 21(ప్రజాస్వరం):**సింహాచలం కొండపై సెప్టెంబర్ 20 21 తేదీల్లో ట్రూత్ వివేకామృతం ( విజయవాడ)వ్యవస్థాపకులు పరమ గురువు వివేకానంద రచించిన గ్రంథాలు భగవద్గీత, మాండు క్యోపనిషత్, అద్వైతం,ధర్మం యుద్ధం,ఈశావాస్యోపనిషత్ మొదలగు గ్రంథాలను ట్రూత్ వివేకామృతం సాధకులు ఈ రెండు రోజులు ప్రదర్శనలో ఉంచారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999